# సాంకేతిక సహకారం అందించాలి

రాజధాని అమరావతిని సైబర్ సెక్యూరిటీ నగరంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు అంతర్జాతీయ స్థాయిలో ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌లో ఉన్న సీఎం, ఈ క్రమంలో ఇజ్రాయెల్ వాణిజ్య, పరిశ్రమల మంత్రి నిర్ బర్కత్, ఆ దేశ ట్రేడ్ కమిషనర్ రాయ్ ఫిషర్‌తో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో రాష్ట్రాభివృద్ధికి అవసరమైన పలు రంగాల్లో ఇజ్రాయెల్ సాంకేతిక సహకారం అందించాలని సీఎం చంద్రబాబు కోరారు. ముఖ్యంగా అమరావతిని అత్యాధునిక సైబర్ సెక్యూరిటీ నగరంగా తీర్చిదిద్దడంలో ఇజ్రాయెల్ అనుభవాన్ని వినియోగించుకోవాలని భావిస్తున్నామని తెలిపారు. అలాగే విశాఖచెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో యూఏవీ డ్రోన్ల తయారీ, తీరప్రాంత భద్రత కోసం డ్రోన్ల వినియోగం, వ్యవసాయ రంగానికి అనువైన డ్రోన్ టెక్నాలజీపై సహకారం కోరారు. అంతేకాకుండా వ్యర్థ జలాల రీసైక్లింగ్, వాటర్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీ రంగాల్లోనూ కలిసి పనిచేయాలన్న ప్రతిపాదనలు చేశారు. ఈ సమావేశంతో ఆంధ్రప్రదేశ్‌లో ఆధునిక సాంకేతిక పెట్టుబడులు పెరిగే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వం భావిస్తోంది. ఇజ్రాయెల్ ప్రతినిధులు కూడా సహకారంపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

# దావోస్‌లో రేవంత్ రెడ్డితో చిరంజీవి

హైదరాబాద్: స్విట్జర్లాండ్లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యంగా రేవంత్ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ సదస్సుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కీలక అధికారులు హాజరయ్యారు. సదస్సులో మెగాస్టార్ చిరంజీవి కూడా పాల్గొన్నారు. స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ లో చిరంజీవి ఉన్నట్టు తెలుసుకున్న రేవంత్ రెడ్డి... సదస్సుకు ఆయనను ఆహ్వానించారు. రేవంత్ ఆహ్వానం మేరకు దావోస్ సదస్సుకు చిరంజీవి వెళ్లారు. ఈ సందర్భంగా, తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరించిన “తెలంగాణ రైజింగ్ 2047” విజన్ డాక్యుమెంట్‌ను చిరంజీవి ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా చిరంజీవితో రేవంత్ ముచ్చటిస్తూ... ఇటీవల కుటుంబంతో కలిసి ‘మన శంకర వరప్రసాద్ గారు’ సినిమాను చూశానని, సినిమా చాలా బాగుందని తెలిపారు. చిరంజీవికి అభినందనలు తెలియజేశారు. ప్రస్తుతం చిరంజీవి స్విట్జర్లాండ్‌లో ఫ్యామిలీ ట్రిప్‌ను ఎంజాయ్ చేస్తున్నారు.

# దావోస్ సదస్సు వేదికగా
# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రతిపాదన

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక కీలక ప్రతిపాదన చేశారు. ప్రపంచ ఆర్థిక సదస్సు ఫాలోఅప్ సదస్సును ప్రతి సంవత్సరం తెలంగాణలో నిర్వహించాలని ఆయన సూచించారు. దావోస్‌లో జరుగుతున్న సదస్సులో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రతి సంవత్సరం జులైలో హైదరాబాద్ నగరంలో ఫాలోఅప్ సదస్సు నిర్వహించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి ప్రతిపాదనకు ప్రముఖ వ్యాపారవేత్తలు, పాలసీ నిర్ణేతలు మద్దతు తెలిపారు. ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో బ్లైజ్ కో ఫౌండర్ సీఈవో దినకర్ మునగాల సమావేశమయ్యారు. హైదరాబాద్ లో బ్లైజ్ ఆర్ అండ్ డీ సెంటర్ విస్తరణకు తెలంగాణ ప్రభుత్వంతో ఆయన ఎంవోయూ కుదుర్చుకున్నారు. దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ లైఫ్ సైన్సెస్ పాలసీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇరాన్ ను భూస్థాపితం చేయాలని ఆదేశించా: ట్రంప్

ఢిల్లీ: ఇరాన్, అమెరికాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు పీక్ కు చేరాయి.. తమ లీడర్ కు హాని తలపెడితే ప్రపంచమే తగలబడిపోతుందని ఇరాన్ హెచ్చరించగా.. తనను హత్య చేస్తే ఇరాన్ భూస్థాపితం అవుతుందని ట్రంప్ కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు ఓ మీడియా సంస్థతో ట్రంప్ మాట్లాడుతూ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై ఇరాన్ హత్యాయత్నం చేస్తే.. తాను బతికి ఉన్నా, చనిపోయినా సరే.. ఆ దేశాన్ని భూస్థాపితం చేయాలని తన సలహాదారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చానని ట్రంప్ చెప్పారు. ఇరాన్ లో జరుగుతున్న అల్లర్లకు మద్దతు పలుకుతున్న ట్రంప్ పై ఆ దేశ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఇరాన్ లో కొత్త నాయకత్వం రావాల్సిన అవసరం ఉందంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపైనా ఖమేనీ మండిపడ్డారు. ఈ క్రమంలోనే తమ నాయకుడిపై చేయి వేయాలని చూస్తే ఆ చేతిని తెగనరుకుతామని, ఖమేనీకి ఏదైనా జరిగితే ప్రపంచాన్ని తగలబెడతామని ఇరాన్ సైన్యానికి చెందిన ఉన్నతాధికారి ఒకరు హెచ్చరించారు. దీనిపై ట్రంప్ తాజాగా స్పందిస్తూ.. తనను చంపేయాలని చూసినా, చంపేసినా మీరు భూమ్మీదే ఉండరని తీవ్ర హెచ్చరికలు చేశారు.

# చరిత్రలో తొలిసారి...
# రికార్డు స్థాయిలో రూపాయి పతనం

ఢిల్లీ: అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ చరిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఇవాళ ట్రేడింగ్‌లో రూపాయి భారీగా నష్టపోయి, ఒక దశలో 91.74 వద్ద ఆల్ టైమ్ కనిష్ఠాన్ని నమోదు చేసింది. మార్కెట్‌లో నెలకొన్న పలు ప్రతికూల పరిణామాల మధ్య ఒక్కరోజే 77 పైసల మేర విలువను కోల్పోయింది. నిన్న 90.97 వద్ద ముగిసిన రూపాయి, ఇవాళ ఉదయం 91.05 వద్ద బలహీనంగా ప్రారంభమైంది. ట్రేడింగ్ సాగుతున్న కొద్దీ అమ్మకాల ఒత్తిడి పెరగడంతో రూపాయి విలువ అంతకంతకూ దిగజారింది. బంగారం, వెండి దిగుమతులు పెరగడం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు దేశీయ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను భారీగా ఉపసంహరించుకోవడం పతనానికి ప్రధాన కారణంగా నిలిచింది. మరోవైపు అమెరికా, యూరప్ మధ్య వాణిజ్య యుద్ధ భయాలు, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందన్న వార్తలు వంటి అంతర్జాతీయ అంశాలు కూడా రూపాయిపై తీవ్ర ఒత్తిడిని పెంచాయి. వీటికి తోడు దేశీయ స్టాక్‌మార్కెట్లు నష్టాల్లో కొనసాగడం రూపాయి విలువను మరింత బలహీనపరిచిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

# ఏపీ గురించి అంతర్జాతీయ స్థాయిలో
# పారిశ్రామిక రంగం చర్చించుకుంటోంది

మొదటి పేజి తరువాయి

చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే ఏదైనా సాధ్యమని నమ్ముతానని ఉద్ఘాటించారు. దావోస్‌లో మూడో రోజు చంద్రబాబు పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా వివిధ జాతీయ, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి విషయంలో జరుగుతున్న పరిణామాలను, ప్రభుత్వ పాలసీలను మీడియా ప్రతినిధులకు వివరించారు. “మాది పరిశ్రమల ఫ్రెండ్లీ ప్రభుత్వం. ఈజ్ ఆఫ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా త్వరితగతిన అనుమతులిస్తున్నాం. పరిశ్రమలకు ప్రోత్సాహకాలిచ్చే విధానాన్ని అమలు చేస్తున్నాం. అనుమతుల నుంచి పరిశ్రమల స్థాపన వరకు ప్రతి అంశాన్ని రియల్ టైంలో మానిటర్ చేస్తున్నాం. విశాఖకు గూగుల్ కంపెనీ రాక ఏపీ అభివృద్ధిలో గొప్ప ముందడుగు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఈ విషయంలో చూపిన చొరవ, ఫాలో అప్ వల్లే ఆ పెట్టుబడి సాధించగలిగాం. వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగంతో పరిస్థితులు పూర్తిగా మారుతున్నాయి. రాష్ట్రంలో అగ్రిటెక్ విధానాన్ని అమలు చేస్తున్నాం. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమ్మోనియా గురించి అంతా చర్చిస్తున్న సమయంలోనే ఏపీలో ఉత్పత్తికి అడుగులు వేస్తున్నాం. విదేశాలకు గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి ఎగుమతి చేసేందుకు ఇప్పటికే ఒప్పందాలు జరిగాయి. 30 ఏళ్ల కిందటే దేశ అభివృద్ధిలో కీలక అడుగులు పడ్డాయి. ఇప్పుడు సంస్కరణలను అందిపుచ్చుకుంటున్నాం. అవే రాష్ట్రంలోని యువతకు అవకాశాలు కల్పించాయి. టెక్నాలజీ, గ్రీన్-బ్లూ సిటీగా అమరావతిని నిర్మిస్తున్నాం. ఏపీలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఏర్పాటు చేయాలనేది నా ఆలోచన. ఏపీ అమలు చేస్తున్న విధానాలను, ఆలోచనలను, వేగంగా తీసుకుంటున్న నిర్ణయాలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోంది. ఆ స్థాయిలోనే పారిశ్రామిక రంగం ఏపీ గురించి చర్చించుకుంటోంది. చైనా, జపాన్ సహా అనేక దేశాల్లో ఉన్న ఏజింగ్ సమస్య భారత్‌కు లేదు. సమర్థ మానవ వనరులు, టెక్నాలజీ భారత్ అదనపు బలం” అని చంద్రబాబు అన్నారు.

# కేటీఆర్ అలా చెబుతుంటే
# నవ్వు వచ్చింది

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలు చేశారు. సికింద్రాబాద్‌ను జిల్లాగా చేయాలని కేటీఆర్ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘సేవ్ సికింద్రాబాద్‘ ర్యాలీకి కేటీఆర్ మద్దతు తెలిపారు. సికింద్రాబాద్‌ను జిల్లాగా చేయాలన్న కేటీఆర్ డిమాండ్‌పై కవిత స్పందిస్తూ, “కేటీఆర్ సికింద్రాబాద్‌ను జిల్లాగా చేయాలని ఉద్యమిస్తుంటే నాకు నవ్వు వస్తోంది. సికింద్రాబాద్‌ను జిల్లాగా చేయాలని డిమాండ్ చేసిన వారిని పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు అణిచివేశారు, జైళ్లలో వేశారు. కానీ, ఇప్పుడు కేటీఆర్ వెళ్లి సికింద్రాబాద్‌ను జిల్లాగా చేయమని మాట్లాడుతున్నారు“ అని విమర్శించారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి పోటీ చేసే విషయమై కవిత మాట్లాడుతూ, జాగృతి ఇంకా పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా మారలేదని, అందుకే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని అన్నారు. అయితే, ఎన్నికల్లో మద్దతు కావాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, యువత, మహిళలు కోరితే అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. రాజకీయాల్లోకి రావాలనుకునే వారు మున్సిపల్ ఎన్నికలను ఉపయోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు, యువత, బీసీలు, ఎస్సీ, ఎస్టీలు రాజకీయాల్లోకి రావాలని ఆమె పిలుపునిచ్చారు.

# ఏడాదిన్నర తర్వాత నా పాదయాత్ర

మొదటి పేజి తరువాయి

నియోజకవర్గంలోని సమస్యలు తెలుసుకోవడంతో పాటు తాజా రాజకీయ పరిణామాలపై ఆయన చర్చించి కేడర్‌కు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ..‘కూటమి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. ఏ ఒక్క వర్గానికి ఏ మేలు చేయని ప్రభుత్వం ఇది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు తోడుగా వైఎస్సార్‌సీపీ ఉంటుంది. విద్యార్థులు, రైతులు, యువత, అక్కచెల్లెమ్మలు ఏ వర్గానికి కష్టం వచ్చినా నిలబడుతున్నాం. జెండా పట్టుకుని వారి తరపున పోరాడుతున్నాం. ఇదే స్ఫూర్తి ఇక ముందు కూడా కొనసాగించాలి. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ప్రతి ఇంట్లో ఇప్పుడు అదే చర్చ జరుగుతోంది. జగన్ ఉంటే, ఎలా మేలు జరిగేదన్నది ఆలోచిస్తున్నారు. ప్రభుత్వానికి మిగిలింది ఇంకా మూడేళ్లు మాత్రమే. ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర మొదలుపెడతాను. అలా దాదాపు ఏడాదిన్నరపాటు ప్రజల్లోనే ఉంటాను.

ప్రశ్నిస్తే కేసులు పెడతారా?..

ఇక ప్రతి వారం ఒక్కో నియోజకవర్గ కార్యకర్తలతో భేటీ అవుతాను. అందులో ఏడాదిన్నర తర్వాత నా పాదయాత్ర మొదలుపెడతాను. దాదాపు ఏడాదిన్నర పాటు నేను ప్రజల్లోనే, ప్రజలతోనే ఉంటాను. పరిపాలన చాలా అన్యాయంగా జరుగుతోంది. రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఎక్కడైనా, ఎవరినైనా, ఏమైనా చేయొచ్చు అన్న కండకావరంతో వ్యవహరిస్తున్నారు. చంద్రబాబు పాలనంతా అబద్దాలు మోసాలే.. ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధిస్తున్నారు. పోలీస్ వ్యవస్థను కూడా దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారు. అందుకే ప్రభుత్వంపై చాలా వ్యతిరేకత వచ్చింది జగన్ ఉన్నప్పుడే బాగుండేది, ఆయన ప్రతి నెలా బటన్ నొక్కేవాడు. చెప్పింది చేసే వాడు. మాట నిలబెట్టుకునేవాడు. అన్నీ ఇచ్చేవాడు అని ప్రజలంతా, ప్రతి ఇంట్లో అనుకుంటున్నారు. మన ప్రభుత్వ హయాంలో రెండేళ్లు కోవిడ్ కష్టాలున్నా ప్రజలను ఇబ్బందిపెట్టలేదు. ఏ ఒక్క పథకం ఆపలేదు. ప్రజలకు చెప్పింది ప్రతిదీ చేసి చూపాం. మాట నిలబెట్టుకున్నాం. ప్రజలంతా అన్ని వాస్తవాలు గుర్తించారు. చంద్రబాబు మాదిరిగా అబద్ధాలు చెప్పడం, మోసాలు చేసే వారు ఉండరని అంతా గుర్తించారు. మరోవైపు వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. గవర్నమెంటు స్కూల్స్ పూర్తిగా కళ తప్పాయి. మన హయాంలో గవర్నమెంటు స్కూల్స్, ప్రైవేటు పాఠశాలతో పోటీ పడే స్థితి ఉంటే.. ఇప్పుడు అంతా రివర్స్ అయింది.

# బీఆర్ఎస్ హయాంలో అవినీతి
# జరిగిందని కవితనే చెప్పారు

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ నాయకులు సమాధానం ఇవ్వడం లేదని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణిపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం 30 శాతం అధిక కేటాయింపులతో టెండర్లను అప్పగించిందని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కాంట్రాక్టులు పొందిన వ్యక్తులు ఇప్పుడు వారికి చెడ్డవారయ్యారా అని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ (హిల్ట్) పాలసీపై కూడా బీఆర్ఎస్ నాయకులు ఇలాగే ఆరోపణలు చేశారని, అసెంబ్లీలో చర్చకు అవకాశం ఇస్తే బహిష్కరించి వెళ్లిపోయారని ఆయన విమర్శించారు.

# ఢిల్లీలో హై అలర్ట్..
# ‘26-26’ ఉగ్రదాడులకు ప్లాన్

ఢిల్లీ: దేశంలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉగ్రవాద సంస్థలు దాడులకు ప్లాన్ చేస్తున్నట్టు నిఘా వర్గాలు హెచ్చరించాయి. దేశంలోని పలు ప్రాంతాల్లో దాడులు చేసేందుకు ‘26-26’ అనే కోడ్ నేమ్‌ను పెట్టుకున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. దీంతో, ఢిల్లీ, కశ్మీర్, బోర్డర్‌లో భద్రతా బలగాలు హై అలర్ట్ అయ్యాయి. ఈ క్రమంలో పలువురు అనుమానితుల ఫొటోలతో ఢిల్లీ పోలీసులు విడుదల చేశారు. నిఘా వర్గాలు తెలిపిన వివరాల మేరకు.. దాయాది దేశం పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ (జీవవీ) భారత్‌లో ఉగ్రదాడులకు ప్లాన్ చేసింది. గణతంత్ర దినోత్సవాన్ని ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిసింది. దేశంలోని పలు ప్రాంతాల్లో జనవరి 26న భీకర దాడులకు పాల్పడేందుకు ‘26-26’ అనే కోడ్ నేమ్‌ను పెట్టుకున్నారు. పాక్‌కు చెందిన నిఘా సంస్థ ఐఎస్ఐ ఉగ్రవాదులకు సహకరిస్తున్నట్టు తెలిసింది. గణతంత్ర వేడుకలకు అంతరాయం కలిగించాలనే ఉద్దేశంతో దాడులకు ప్లాన్ చేసుకున్నారు అని తెలిపాయి. దీంతో, అలర్ట్ అయిన భద్రతా బలగాలు.. జమ్ము కశ్మీర్, ఢిల్లీ, పంజాబ్ వంటి కీలక ప్రాంతాల్లో భద్రతా చర్యలను ముమ్మరం చేశారు. ఇదే సమయంలో పలువురు అనుమానితుల ఫొటోలతో ఢిల్లీ పోలీసులు విడుదల చేశారు. వారిని ఎక్కడైనా గుర్తిస్తే సమాచారం ఇవ్వాల్సిందిగా ప్రజలను కోరారు. నిందితులు సామాజిక మాధ్యమాలలో విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తూ.. జమ్మూ కశ్మీర్, పంజాబ్, దిల్లీ, హరియాణాలోని యువకులను ఉగ్రవాదం వైపు ప్రోత్సహిస్తున్నట్లు గుర్తించినట్టు నిఘా వర్గాలు పేర్కొన్నాయి.

పోలీసుల మాక్ డ్రిల్స్

ఉగ్ర ముప్పు నేపథ్యంలో ఉత్తర ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. అత్యంత రద్దీగా ఉండే, సున్నితమైన ప్రాంతాల్లో భద్రతా సంసిద్ధతను అంచనా వేయడానికి నాలుగు ప్రధాన మాక్ డ్రిల్స్ నిర్వహించారు. ఎర్రకోట, ఖాదీ కాశ్మీరీ గేట్, చాందినీ చౌక్, ఖారీ బావోలీ, సదర్ బజార్, మెట్రో స్టేషన్లు వంటి ప్రదేశాల్లో ఉగ్రవాద వ్యతిరేక చర్యలను బలోపేతం చేయడం, అత్యవసర సమయంలో ప్రజలు, ఏజెన్సీలు ఎలా స్పందించాలో అవగాహన కల్పించారు.

## అభివృద్ధి అంటే భవనాల నిర్మాణమే కాదు..
# ప్రజల జీవితాల్లో మార్పు: భట్టి విక్రమార్క

ధర్మపురి గ్రామీణం: తెలంగాణలో విద్య, వైద్యం, అన్ని వర్గాల సంక్షేమంతోపాటు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో బుధవారం రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనం, రూ.10 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, రూ.17 కోట్లతో వాటర్ ప్లాంటు నిర్మాణం, రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. “జిల్లాలో ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయించాం. ఒకే ప్రాంగణంలో విద్య, ఆటలు, హాస్టల్, ల్యాబ్స్, డైనింగ్, క్రీడలు అన్నీ ఉండేలా ప్రణాళిక రూపొందించాం. పేద కుటుంబాల పిల్లలకు మంచి అవకాశాలు ఇస్తే వారు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని మేం నమ్ముతున్నాం. వెనుకబడిన వర్గాలు చదువులు, ఉద్యోగాల్లో, సమాజ నిర్మాణంలో ముందుకు రావాలంటే ప్రభుత్వం తరపున చేయాల్సిన కృషి చేస్తున్నాం. అభివృద్ధి అంటే కేవలం భవనాల నిర్మాణం కాదు, ప్రజల జీవితాల్లో మార్పు రావడం. ఎన్నికల సమయంలో చేసిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. పారదర్శకత, నిబద్ధత, సంకల్పంతో ముందుకు సాగుతున్నాం” అని భట్టి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిపై సీబీఐ దర్యాప్తునకు
## రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుంది: కిషన్‌రెడ్డి

ఢిల్లీ: దేశ బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కీలకపాత్ర పోషిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అయితే, తెలంగాణ వచ్చాక సింగరేణికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. సింగరేణి విషయంలో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఆయన దిల్లీలో మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశాయని ఆరోపించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ వెళ్తోందని విమర్శించారు. సింగరేణి రాజకీయ ప్రయోగశాలగా మారిందన్నారు. “బీఆర్ఎస్ హయాంలో అనేక రకాల అక్రమాలు జరిగాయి. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు విద్యుత్ కోసం తెలంగాణకు నైనీ కోల్ బ్లాక్ కేటాయించారు. దానికి కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలున్నాయి. గతంలో నైనీ కోల్ బ్లాక్ టెండర్ల ప్రక్రియలో సీఎం జోక్యం చేసుకొని రద్దు చేశారు. సింగరేణి మైనింగ్‌కు ముందుకొస్తే బీఆర్ఎస్ ప్రైవేటు సంస్థకు కట్టబెట్టింది. బొగ్గు గనుల కొరత ఉందని తెలిసి ప్రైవేటు వ్యక్తులకు ఎలా ఇస్తారు?సింగరేణి, నైనీ కోల్ బ్లాక్ అక్రమాలపై చర్చ జరగాలి. సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుంది” అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.

## ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత..
# ఈ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో బిల్లు!

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు రంగం సిద్ధమవుతోంది. మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే అమరావతిని ఏపీ రాజధానిగా ప్రకటించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. మొదట క్యాబినెట్‌లో ఆమోదం తెలిపి.. అనంతరం పార్లమెంట్‌లో బిల్లు పెట్టేందుకు కేంద్రం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు పదేళ్లు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్న విషయం తెలిసిందే. 2024 జూన్ 2తో గడువు ముగియడంతో ఏపీకి రాజధానిని తప్పక ప్రకటించాల్సిన పరిస్థితి నెలకొంది. తమ రాజధానిగా అమరావతిని ప్రకటించాలని ఏపీ ప్రభుత్వం కేంద్రానికి నివేదిక పంపించింది. రాజధాని ఎంపిక ప్రక్రియ, అమరావతి ప్రాంతంలో చేపట్టిన రాజధాని నిర్మాణ కార్యక్రమాలు, ఇతర చర్యలపై కేంద్రానికి నోట్ ఇచ్చింది. దీంతో ఏ తేదీ నుంచి అమరావతిని రాజధానిగా ప్రకటించాలో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర హోంశాఖ సూచించింది. 2024 జూన్ 2 నుంచే వర్తింపజేయాలని రాష్ట్రం విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నివేదికను పరిశీలించిన కేంద్ర హోంశాఖ.. నోడల్ ఏజెన్సీగా అమరావతిని ఏపీ రాజధానిగా ప్రకటించేందుకు చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖల నుంచి అభిప్రాయాలను కోరింది.

## సైబర్ సెక్యూరిటీ నగరంగా అమరావతిని
# తీర్చిదిద్దడంలో సహకరించండి

అమరావతి: సైబర్ సెక్యూరిటీ నగరంగా అమరావతిని తీర్చిదిద్దేందుకు సాంకేతిక సహకారం అందించాలని ఇజ్రాయెల్ దేశ ప్రతినిధి బృందాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఆ దేశ వాణిజ్య, పరిశ్రమల మంత్రి నిర్ బరక్కత్, ట్రేడ్ కమిషనర్ గోయ్ ఫిషర్, స్విట్జర్లాండ్‌లో ఇజ్రాయెల్ ట్రేడ్ మిషన్ ప్రతినిధి షిర్‌స్లట్కీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లో డ్రోన్ తయారీ, తీర ప్రాంత గస్తీ, వ్యవసాయ రంగంలో వినియోగించే డ్రోన్ల తయారీ సాంకేతికత అందించే విషయమై వారితో చర్చించారు. డీశాలినేషన్, పారిశ్రామిక అవసరాల కోసం వ్యర్థ జలాల రీసైక్లింగ్ సాంకేతికతపై సహకారం అందించాలని కోరారు. క్వాంటమ్ కంప్యూటింగ్‌తోపాటు సెమీకండక్టర్ల తయారీ, జపాన్, కొరియా పారిశ్రామిక క్లస్టర్ల మాదిరిగా ఇజ్రాయెల్ కూడా ఒక పారిశ్రామిక క్లస్టర్‌ను ఏర్పాటు చేయాలని సీఎం ప్రతిపాదించారు. ఏపీ-స్విట్జర్లాండ్‌ల మధ్య వివిధ రంగాల్లో వాణిజ్య సంబంధాలు.. ఏపీలో స్విస్ కంపెనీల కార్యకలాపాలు.. విస్తరణ అంశాలపై సీఎం చంద్రబాబు ఆ దేశ ప్రతినిధి బృందంతో దావోస్‌లో చర్చించారు. ఆ దేశ ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి హెలెనే బడ్లిగర్ అర్టీడా, ఆర్థిక వ్యవహారాల ప్రతినిధి అంబాసిడర్ ఆండ్రియా రౌబర్, స్విస్ పార్లమెంటు సభ్యుడు నిక్ గుగ్గర్, సీకో సలహాదారు మార్టీనా బైటెన్వాదర్‌లతో సీఎం భేటీ అయ్యారు. దావోస్ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు మూడో రోజూ కీలక సమావేశాల్లో పాల్గొననున్నారు. ప్రముఖ కంపెనీల సీఈఓలతో ముఖాముఖి భేటీ కానున్నారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం కాంగ్రెస్‌లో పారిశ్రామిక పురోగతిపై నిర్వహించే సెషన్‌లో పాల్గొంటారు. హురైసిస్ ఛైర్మన్ ఫ్రాంక్ రిచర్‌తో సమావేశం కానున్నారు. తమారా హాస్పిటాలిటీ సంస్థ ఫౌండర్ సృష్టి శిబులాల్, ఆ సంస్థ సీఓఓ ఖుష్బూ అవస్థి, కాలిబో ఏఐ అకాడమీ సీఈవో రాజ్ వట్టికుట్టి ముఖ్యమంత్రితో సమావేశమై చర్చిస్తారు. ఏపీ సీఎన్ఎఫ్ నిర్వహించే హీలింగ్ ప్లానెట్ త్రూ రీజనరేటివ్ ఫుడ్ సిస్టమ్స్ పేరిట జరిగే చర్చలో పాల్గొంటారు. ట్రిలియన్ డాలర్ పివోట్ రీరేటింగ్ మార్కెట్ సిగ్నల్స్ ఫర్ నేచర్ పాజిటివ్ గ్రోత్ అనే అంశంపై చర్చలో పాల్గొంటారు. బ్లూమ్‌బర్గ్ సంస్థ నిర్వహించనున్న ట్రిలియన్స్ ఆఫ్ డాలర్స్ ఏఐ మూవ్‌మెంట్ ట్రాన్స్‌ఫార్మింగ్ గ్లోబల్ ఎకానమీ సెషన్‌లో ముఖ్యవక్తగా ప్రసంగించనున్నారు. ఏపీ లాంజ్‌లో నిర్వహించే బిల్డింగ్ ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్యక్రమంలో కేంద్రమంత్రులతో కలిసి పాల్గొంటారు. వాతావరణ మార్పులపై ఫైనాన్సింగ్ రీజనరేషన్ మొబిలైజింగ్ కేపిటల్ పేరిట నిర్వహించే కార్యక్రమానికీ సీఎం హాజరవుతారు.

# పేదల సంక్షేమాన్ని మోదీ నీరుగారుస్తున్నారు

రాయ్‌బరేలీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారాన్ని కేంద్రీకృతం చేసి పేదలకు అందాల్సిన సంక్షేమ భద్రతను నీరుగారుస్తున్నారని లోక్‌సభలో విపక్షనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. ఇందులో భాగంగానే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీ నరేగా)ను బలహీనపరిచారని ఆరోపించారు. తన సొంత నియోజకవర్గం రాయ్‌బరేలీలో కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి రాహుల్ మాట్లాడారు. “మహాత్మా గాంధీ పేరుమీద ఏర్పాటు చేసిన ఎంజీ నరేగా పేరు మార్చి ప్రభుత్వం ఆ మహాత్ముణ్ని అవమానించింది. అట్టడుగు వర్గాలకు అందించే భద్రతను వారికి దూరం చేసింది. ప్రజాస్వామ్య మూలాలపై కేంద్ర ప్రభుత్వం దాడి చేసింది” అని రాహుల్ అన్నారు. ఎంజీ నరేగాను పరిరక్షించేందుకు కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఉద్యమం సాగిస్తోందని పేర్కొన్నారు. తాము పేద ఉపాధి కార్మికుల హక్కులు పరిరక్షించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఉపాధి హామీ పథకానికి కేటాయించాల్సిన నిధుల్ని అదానీ, అంబానీ వంటి పారిశ్రామికవేత్తలకు మళ్లించేందుకే ప్రధాని ఆ పథకాన్ని నీరుగారుస్తున్నారని తెలిపారు. ఇందిరాగాంధీ భర్త ఫిరోజ్‌గాంధీ దశాబ్దాల క్రితం పోగొట్టుకున్న డ్రైవింగ్ లైసెన్సు మంగళవారం ఆయన మనవడు రాహుల్‌గాంధీ చేతికి వచ్చింది. రాయ్‌బరేలీ ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహక కమిటీ సభ్యుడు వికాస్ సింగ్ ఆ డ్రైవింగ్ లైసెన్సును రాహుల్‌కు అందజేశారు. రాహుల్ నియోజకవర్గ పర్యటనలో రెండో రోజు ఈ పరిణామం చోటుచేసుకుంది. “చాలా ఏళ్ల క్రితం రాయ్‌బరేలీలో జరిగిన ఒక కార్యక్రమంలో మా మామగారికి ఫిరోజ్‌గాంధీ లైసెన్సు దొరికింది. మా మామగారు పోయాక అత్తయ్య లైసెన్సును భద్రపరిచారు. ఈరోజు ఆయన మనవడికి వారి సొత్తును తిరిగి ఇవ్వడం నాకెంతో ఆనందంగా ఉంది” అని వికాస్ సింగ్ అన్నారు. లైసెన్సును అందుకోగానే రాహుల్ దాన్ని జాగ్రత్తగా పరిశీలించి తన తల్లితో పంచుకున్నారు. మరోవైపు రాహుల్ తన నియోజకవర్గం రాయ్‌బరేలీలో క్రికెట్ అకాడమీ స్థాపించాల్సిందిగా బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లాను కోరారు.

## ఏపీకి రావాలంటూ ఫిన్‌టెక్, ఏఐ, గ్రీన్ ఎనర్జీ సంస్థలకు
## ఆహ్వానం... దావోస్‌లో వ్యాపార దిగ్గజాలతో లోకేశ్ చర్చలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులను ఆకర్షించడం, రాష్ట్రాన్ని టెక్నాలజీ, పునరుత్పాదక ఇంధన రంగాల్లో కీలక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, విద్య, ఆర్‌టీజీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో తన పర్యటనను వేగవంతం చేశారు. ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో భాగంగా ఆయన ఫిన్‌టెక్, గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాలకు చెందిన ప్రపంచ ప్రఖ్యాత సంస్థల అధినేతలతో వరుస సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరిస్తూ, స్పష్టమైన ప్రతిపాదనలతో వారిని ఏపీకి ఆహ్వానించారు. ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ సంస్థ ‘జెరోధా‘ ఫౌండర్ నిఖిల్ కామత్‌తో మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశాఖపట్నాన్ని ఫిన్‌టెక్ హబ్‌గా తీర్చిదిద్దే ప్రణాళికలో భాగంగా అక్కడ ఒక టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ప్లాట్‌ఫామ్ ఇంజనీరింగ్, బ్యాకెండ్ సిస్టమ్స్, ట్రేడింగ్ అల్గోరిథంలు, డేటా అనలిటిక్స్‌పై ఈ కేంద్రం దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేసేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో భాగస్వామ్యం కావాలని, యువ పారిశ్రామికవేత్తలకు లీడ్ మెంటర్‌గా వ్యవహరించాలని ఆహ్వానించారు. అంతేకాకుండా, పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించేందుకు దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. లోకేశ్ ప్రతిపాదనలపై స్పందించిన నిఖిల్ కామత్, వాటిని తప్పకుండా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రసిద్ధి చెందిన జపాన్ సంస్థ ‘జెరా‘ గ్లోబల్ సీఈవో, ఛైర్మన్ యుకియో కానితో లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీలోని మూలపేట, కృష్ణపట్నం, కాకినాడ పోర్టుల మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, సమీప ప్రాంతాల్లో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఇక్కడ తయారైన లో-కార్బన్ అమ్మోనియాను జపాన్, ఇతర ఆసియా దేశాలకు ఎగుమతి చేసే అవకాశాలను ఆయన వివరించారు. పారిశ్రామిక అవసరాల కోసం రాయలసీమలో సౌర-పవన హైబ్రిడ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని, అలాగే రాష్ట్రంలోని థర్మల్ ప్లాంట్లలో ఉద్గారాలను తగ్గించేందుకు ఏపీ జెన్‌కో, ఎన్టీపీసీలతో కలిసి పైలట్ ప్రాజెక్టులు చేపట్టాలని సూచించారు. దీనిపై యుకియో కాని సానుకూలంగా స్పందిస్తూ, భారత్‌లో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వాల్యూ చైన్‌లను అభివృద్ధి చేయడంపై తాము దృష్టి సారించామని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అగ్రగామిగా ఉన్న ‘స్కేల్ ఏఐ‘ గ్లోబల్ మేనేజింగ్ డైరెక్టర్ ట్రెవర్ థాంప్సన్‌తోనూ మంత్రి లోకేశ్ చర్చలు జరిపారు. సుమారు 29 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువ కలిగిన ఈ సంస్థ అమెరికా రక్షణ శాఖ, మెటా, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి దిగ్గజాలకు సేవలందిస్తోంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలో ‘స్కేల్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‘ను ఏర్పాటు చేయాలని లోకేశ్ ఆహ్వానించారు. ఆర్టీఐహెచ్ (రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్) భాగస్వామ్యంతో ఏఐ భద్రత, గవర్నెన్స్‌పై ఒక ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఏఐ అప్లికేషన్ల కోసం తమ ప్లాట్‌ఫామ్‌ను అందించాలని కోరారు. రాష్ట్రంలో ఏఐ అక్షరాస్యతను పెంచే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

# సింగరేణి విషయంలో
# సహకరించేందుకు కేంద్రం రెడీ: కిషన్ రెడ్డి

సింగరేణి విషయంలో సహకరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.బొగ్గు కుంభకోణం ఇష్యూలో బీఆరస్ నేతలు పదే పదే సీబీఐ చేత ఎంక్వయిరీ చేయించాలని డిమాండ్ చేయడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. బీఆరస్ హయాంలో తెలంగాణలోకి సీబీఐ రాకుండా నిషేధించిందే బీఆర?స్ అని గుర్తుచేశారు. సింగరేణి విషయంలో కేంద్రానికి ఎలాంటి అజమాయిసీ లేదని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణిది కీలక పాత్ర అని చెప్పారు.సింగరేణిపై ప్రభుత్వాలు అదనపు భారాన్ని మోపుతున్నాయని అన్నారు.

# జగన్ పొర్లు దండాలయాత్ర చేసినా
# ప్రజలు నమ్మరు.. ఎమ్మెల్సీ పంచుమర్తి



మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పాదయాత్ర చేయాలని కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. మరో ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఆయనపై టీడీపీ శ్రేణులు తీవ్ర స్థాయిలో స్పందిస్తున్నాయి. ఈ క్రమంలోనే టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ స్పందించారు. గురువారం ఆమె మాట్లాడుతూ.. జగన్ పాదయాత్ర కాదు..పొర్లు దండాల యాత్ర చేసినా ప్రజలు నమ్మరని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తీవ్ర విమర్శలు గుప్పించారు. నాటి వైసీపీ అరాచక పాలనను తలచుకుంటేనే ప్రజలు వణికిపోతున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు.

అఖండ భూమి

శుక్రవారం 23-01-2026

## అయోధ్య బాలరాముడి రెండవ వార్షికోత్సవం సందర్భంగా హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ భారీ ద్విచక్ర ర్యాలీ

ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలియజేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా కిర్లంపూడి జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి మండలం సోమవరం గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి అయోధ్య బాల రాముడి రెండో వార్షికోత్సవం సందర్భంగా కిర్లంపూడి మండలం హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భారీ ద్విచక్ర ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సోమవరం, కృష్ణవరం, బూరుగుపూడి, సోమరాయణం పేట, మీదుగా గోనేడ చేరుకుంది. అక్కడ కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ర్యాలీకి స్వాగతం పలికి సంఘీభావం తెలియజేశారు. అనంతరం తామరాడ, వీరవరం మీదుగా కిర్లంపూడి మండలం సింహాద్రిపురం వరకు అన్ని గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిరం నిర్మాణం ప్రతి హిందువు కల అని దానిని నరేంద్ర మోడీ నెరవేర్చడం జరిగిందని రామ మందిరం నిర్మాణం జరిగి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కిర్లంపూడి మండలం హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం అందులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి నీలం శ్రీను, యడాలి రాంబాబు, శరకణం రాజబాబు, భువనగిరి కాశీ విశ్వనాథం, కంటా కాశీ విశ్వనాథం, జ్యోతుల దుర్గాప్రసాద్, దొడ్డ అప్పారావు, ఏనుగుపల్లి జల బాబు, పెంటకోట సత్యనారాయణ, బుద్ధ వీర వెంకట సత్యనారాయణ, కిర్లంపూడి శ్రీ అయోధ్య బాల రామ్ సేవా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాజపూడి టిడిపి యూనిట్ కో కన్వీనర్ బత్తుల గణేష్ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం రాజపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యూనిట్ కో కన్వీనర్ బత్తుల గణేష్ ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. గురువారం కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ బత్తులగణేష్ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించిగణేష్ సోదరుడు మండల క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల గంగాధర్ ను వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చిన్న వయసులోనే గణేష్ దూరమవడం వారి కుటుంబానికి తీరని అన్యాయమని రాజపూడి టిడిపికి తీరని లోటు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రేఖా బుల్లి రాజు , రాజపూడిసొసైటీ చైర్మన్ ఉప్పలపాటివెంకటేశ్వరరావు, సర్పంచ్ భూసాల విష్ణుమూర్తి,మండల తెలుగుదేశం పార్టీ కార్యనిర్వ కార్యదర్శిమమ్మునదుర్గాప్రసాద్ ,బీసీ నాయకులు వియ్యపు అప్పలస్వామి, గద్దం అచ్చిరాజు బూసల భద్రరావు తాండ్రంకి అచ్చా రావు, బంధం అప్పలరాజు, బొడ్డు దుర్గాప్రసాద్, మారిశెట్టి సత్యనారాయణ, గొర్రిపాటి కార్తీక్

## బిజెపి రాష్ట్ర ఎస్సీ వింగ్ కార్యదర్శిగా బొడ్డు కృష్ణ చైతన్య



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ శాఖకు సంబంధించి బిజెపి ఎస్సీ వింగ్ కు సంబంధించి ఈ రోజు రాష్ట్ర కమిటీని ఎస్సీవింగ్ రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్ ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సమక్షంలో ప్రకటించారు ఇందులో భాగంగా బాపట్ల జిల్లా పిట్టల వాని పాలెం మండలం అల్లూరు గ్రామానికి చెందిన బొడ్డు కృష్ణ చైతన్య ని ఎస్సీవింగ్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు బొడ్డు కృష్ణ చైతన్య నియామకం పట్ల బీజేపీ బాపట్ల జిల్లాకు చెందిన పలువురు బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు

## తంగిరాల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలోఉజ్వల యోజన పథకం ఫ్రీ గ్యాస్ కలెక్షన్ల పంపిణీ



**యర్రగొండపాలెం జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** గురువారం రోజు ఎర్రగొండపాలెం పట్టణంలోని హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం నందు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన పథకానికి అర్హులైన మహిళలకు ప్రకాశం జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ తంగిరాల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో గ్యాస్ కలెక్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం బిజెపి ఇంచార్జ్ తంగిరాల అశోక్ రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు శుభ్రమైన వంట ఇంధనాన్ని (శ్రా+) అందించడం 'ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం' ముఖ్య ఉద్దేశం అన్నారు.వంట గ్యాస్ సిలిండర్ ప్రజా జీవితంలో పెను మార్పులు తీసుకొచ్చిందని, దేశంలో చాలా మంది పేదలు వంట కోసం ఇప్పటికీ కట్టెలు, బొగ్గుల పొయ్యిలపై ఆధారపడుతున్నారని ,పేద కుటుంబాలకు వంట గ్యాస్ సిలిండర్ అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 2016లో ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ప్రారంభించారని,ఈ పథకం కింద అర్హులకు గ్యాస్ కనెక్షన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నారు రామేశ్వర్ రెడ్డి , ప్రకాశం జిల్లా కిసాన్ మోర్చా నాయకులు వెన్న శ్రీనివాస్ రెడ్డి ,మండల కిసాన్ మోర్చా నాయకులు పోసాని శ్రీరాములు ,మండల ఉపాధ్యక్షులు లోకయ్య ,మండల ప్రధాన కార్యదర్శి నాగార్జున రెడ్డి, పుల్లలచెరువు మండల అధ్యక్షులు యోగేశ్వరరావు , మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు..

## చింతూరులో ఎంపీపీ సవలం అమల కుమార్తె రజస్వల కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి





**రంపచోడవరంనియోజకవర్గం, జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండలంలో ఎంపీపీ సవలం అమల కుమార్తె రజస్వల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ మాజీ ఎమ్మెల్యే, రంపచోడవరం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై, చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, బాలికకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో కూడిన భవిష్యత్తు కలగాలని ఆకాంక్షించారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకకు మరింత శోభ చేకూర్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిచ్చడి మురళి, మండల పార్టీ అధ్యక్షుడు వై. రామలింగారెడ్డి, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు కోట్ల కృష్ణ, ఎంపీటీసీ చిన్ని, రెడ్డి రాంప్రసాద్, కురుసం నాగేశ్వరావు, జట్పుట్ మోహన్, బాబురావు, సర్పంచ్ కారం కన్నారావు, చంద్రయ్య, సవలం సత్తిబాబు, ఆకేటి సీత, అరుణ కుమారి, భద్రమ్మ, వై. శ్రీలత, బీరబోయిన కృష్ణకుమారి పాల్గొన్నారు. అలాగే ఎంపీటీసీలు సున్నం గౌరమ్మ, సున్నం నాగరాజు, పీసం పెద్దయ్య, మడివి జోగారావు, చోడి సీతయ్యతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ చౌడేశ్వరి దేవి తిరునాల క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల కరపత్రం విడుదల



**జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** శ్రీ చౌడేశ్వరి దేవి తిరునాల క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల కరపత్రంను శ్రీ చౌడేశ్వరి దేవి తిరునాల క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల స్టీరింగ్ కమిటీ సభ్యులు గురువారం విడుదల చేశారు. కోడుమూరు పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం నందు పూజా కార్యక్రమం నిర్వహించి కార్యక్రమాలు విజయవంతంగా జరగాలని కోరుకుంటూ కరపత్రం విడుదల చేశారు. ఈ ఏడాది తిరునాల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మొత్తం 18 కార్యక్రమాలు శ్రీ చౌడేశ్వరి దేవి తిరునాల సందర్భంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. మొదటగా 23 వ తేదీ న క్రికెట్ పోటీలతో ఈ క్రీడలు ప్రారంభం అవుతాయని తెలిపారు. వ్యాసరచన పోటీలు, ప్రవక్తుత్వ పోటీలు, చిత్రలేఖనం పోటీలు, స్లో సైకిల్ పోటీలు, చదరంగం పోటీలు, ఉమ్మడి జిల్లా స్థాయిలో కబడ్డీ పోటీలు, ఓపెన్ టెన్నిస్ పోటీలు, గోనె సంచి తో పరిగెత్తే పోటీలు, వాలీబాల్ (బాలురు) , వాలీబాల్ (బాలికలు), రుచి తిండి వీరుల పోటీలు తప్పెట పోటీలు, చిన్నారి ముద్దు పాపల పోటీలు, ముగ్గుల పోటీలు, పొట్టేళ్ల పోటీలు మ్యూజికల్ చైర్ పోటీలు, డాన్స్ బేబీ డాన్స్ పోటీలు నిరహిస్తున్నట్లు స్టీరింగ్ కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈ ఏడాది కొత్తగా ప్రవకృత్వ పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా, అందరూ భాగస్వాములుగా శ్రీ చౌడేశ్వరి దేవి తిరునాల క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలను నిరహిస్తున్నట్లు తెలిపారు. కులమతాలకు అతీతంగా ఈ కార్యక్రమాలను విజయవంతం చెయ్యాలని కోరారు. దాతల సహకారం తో ఈ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని విజ్ఞప్తి చేసారు.

## నల్లరాయి క్వారీల దుష్ప్రభావాలతో జీవనం అస్తవ్యస్తం ఎస్టీ కమిషన్ చైర్మన్ కు బాధితుల వినతి





**రంపచోడవరం, జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం పరిధిలో నర్సాపురం నల్లరాయి క్వారీల వల్ల తమకు తీవ్ర నష్టం జరుగుతోందని, తక్షణమే న్యాయం చేయాలని కోరుతూ నర్సాపురం, దిరిసినపల్లి గ్రామాలకు చెందిన బాధితులు రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ల బొజ్జి రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. గురువారం నాడు నర్సాపురం గ్రామంలో నల్లరాయి క్వారీలకు సంబంధించి అధికారులు గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ల బొజ్జి రెడ్డి దృష్టికి బాధితులు తమ సమస్యలను వివరంగా తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, క్వారీలలో జరుగుతున్న విచ్చలవిడిగా బ్లాస్టింగ్ కారణంగా ఇళ్లలో బీటలు ఏర్పడుతున్నాయని, టెలివిజన్లు, ఇతర గృహోపకరణాలు పగిలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంట పొలాలు ధ్వంసమవుతుండటంతో పాటు, పొగ, దుమ్ము, ధూళి తీవ్రంగా వ్యాపించి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. బ్లాస్టింగ్ సమయంలో తీవ్రమైన దుర్వాసన కూడా వస్తోందని చెప్పారు. ఎటువంటి ముందస్తు హెచ్చరికలు లేకుండానే బ్లాస్టింగ్ చేపడుతున్నారని, దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని బాధితులు తెలిపారు. గత తొమ్మిది నెలలుగా క్వారీల వల్ల జరుగుతున్న నష్టాలపై ఫిర్యాదులు ఇస్తున్నప్పటికీ సంబంధిత శాఖల నుంచి ఎటువంటి న్యాయం జరగలేదని వాపోయారు. ఇదే సమయంలో, క్వారీలు గిరిజనేతరుల చేతుల్లోనే నడుస్తున్నాయని, నిజంగా ఆదివాసులు యజమానులైతే నాన్?ట్రైబల్స్ క్వారీలలో ఎందుకు కొనసాగుతున్నారనే అనుమానాలు వ్యక్తం చేశారు. క్వారీల ద్వారా వచ్చే ఆదాయంలో అవకతవకలు జరుగుతున్నాయని, నిధుల దుర్వినియోగం జరుగుతోందని, బినామీల పేర్లతో క్వారీలు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు చేశారు. ఈ అంశాలన్నింటిపై సమగ్ర విచారణ జరిపించి, బాధితులకు న్యాయం చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కమిషన్ చైర్మన్?ను కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో పోడియం అరుణకుమారి, కోటం పండమ్మా, చిట్టిబాబు, దుర్గాభవాని, గంగాభవాని, దేవి, శ్రీదేవి తదితర బాధితులు పాల్గొన్నారు.

## ప్రియుడుతో కలిసి భర్తను చంపిన కసాయి భార్య



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 22 (అఖండ భూమి న్యూస్) :** గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం చిలువూరులో రెండు రోజులు క్రితం అనుమాస్పద స్థితిలో మృతిచెందిన లోకం శివనగరాజు అనే వ్యక్తి 2007లో లక్ష్మీ మాధురి అనే మహిళతో వివాహం జరిగి ఇద్దరు పిల్లలతో కలిసి జీవనం సాగిస్తున్న శివనగరాజు విజయవాడలోని ఒక సినిమా థియేటర్లో టికెట్ కౌంటర్లో పనిచేస్తున్న క్రమంలో గోపి అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి అతనితో వివాహేతర సంబంధం పెట్టుకున్న లక్ష్మీ మాధురి భర్త చేస్తున్న ఉల్లిపాయల వ్యాపారం నచ్చక అతన్ని హైదరాబాద్?లో గోపి నిర్వహిస్తున్న కారు ట్రావెల్స్?లో ఉద్యోగం చేసేందుకు పంపిన భార్య కొన్ని రోజుల తర్వాత శివనగరాజు సొంత గ్రామానికి తిరిగి రావడంతో అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ఎలాగైనా అతని అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్న లక్ష్మిమాధురిఈ క్రమంలో రాత్రి బిర్యానీ వండి భర్తకు పెట్టే బిర్యానీలో 20 నిద్రమాత్రలు కలిపి భర్త గాఢ నిద్రలోకి వెళ్లాక ప్రియుడిని ఇంటికి పిలిచి అతనితో కలిసి భర్తను చంపేసిన భార్య గోపి ఛాతిపై కూర్చోగా భర్త మొహంపై దిండు పెట్టి అతన్ని చంపేసి గోపి వెళ్లిపోయాక రాత్రంత పోర్న్ వీడియోలు చూస్తూ గడిపిన లక్ష్మిమాధురి ఉదయం 4 గంటలకు స్థానికులను పిలిచి తన భర్త గుండెపోటుతో మృతిచెందినట్లు హడావిడి చేసిన మహిళ మృతదేహం చెవిలో నుండి రక్తం రావడం మొహంపై గాయాలు ఉండడం గమనించి శివనగరాజు తండ్రితో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేసిన శివ స్నేహితులు దీంతో విచారణ జరిపి ఛాతీ వద్ద ఎముకలు విరిగి ఊపిరాడకుండా చనిపోయాడని నిర్ధారించుకుని లక్ష్మిమాదురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు పోలీసుల విచారణలో ప్రియుడితో కలిసి తానే భర్తను హత్య చేసినట్లు అంగీకరించిన లక్ష్మిమాధురి.

## విద్యార్థులే రోడ్డు భద్రతకు భవిష్యత్ దూతలు

మైనర్లు బండి నడపడం నేరం... తల్లిదండ్రులు శిక్షార్హులే..

ఒక్క ప్రమాదం ఎన్నో కుటుంబాలకు తీరని శోకం..

చిన్నారులు రోడ్లను ఆట స్థలంగా మారిస్తే ప్రమాదం..

భద్రాచలం ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య

టిజిఎంఆర స్ జెసి భద్రాచలం బాయ్స్ – 1లో రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అవగాహన





**భద్రాచలం, జనవరి 22(అఖండ భూమి న్యూస్):** రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా టీజీఎంఆర్?ఎస్ అండ్ జెసి భద్రాచలం బాయ్స్ -1లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భద్రాచలం మోటార్ వెహికల్స్ ఇన్?స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం,హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం,సీట్?బెల్ట్ వినియోగించకపోవడం,మద్యం సేవించి డ్రైవింగ్ చేయడమేనని స్పష్టం చేశారు.పిల్లలు రోడ్లపై నడిచేటప్పుడు,సైకిళ్ళు తొక్కేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని,ఆట స్థలంగా మార్చి రోడ్లపై ఇష్టమొచ్చినట్లు ఆడుకోవడం చేయరాదని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా విలువైన ప్రాణాలను కోల్పోయే పరిస్థితికి దారి తీస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడమే కాకుండా, తమ కుటుంబ సభ్యులు, స్నేహితుల్లో కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. "ఈరోజు మీరు నేర్చుకున్న భద్రతా నియమాలే రేపటి ప్రమాదాల నివారణకు ఆయుధాలు"అని అన్నారు.దేశంలో ప్రతి రోజు వందలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని,అందులో ఎక్కువ శాతం యువతే ఉండటం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలను లెక్కచేయకుండా వాహనాలు నడపడం,అతివేగం,హెల్మెట్ ధరించకపోవడం,సీట్?బెల్ట్ వినియోగించకపోవడం,మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి చర్యలే ప్రధాన కారణాలని స్పష్టం చేశారు.రోడ్డు ప్రమాదం ఒక క్షణంలో జరుగుతుంది కానీ దాని బాధ కుటుంబాన్ని జీవితాంతం వెంటాడుతుందని ఆయన భావోద్వేగంగా వివరించారు."మన కోసం ఎదురుచూసే తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఉన్నారని ప్రతి యువకుడు గుర్తుంచుకోవాలి.రోడ్డు మీద నిబంధనలు పాటించడమే నిజమైన బాధ్యత" అని అన్నారు.అనంతరం భద్రాచలం ఏఎంవీఐలు ఫారూక్,రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని,ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,నాలుగు చక్రాల వాహనాల్లో సీట్?బెల్ట్ అనివార్యమని సూచించారు. మొబైల్ ఫోన్ వినియోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మోటార్ వెహికల్స్ ఇన్?స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య స్పష్టమైన సమాధానాలు ఇచ్చి,రోడ్డు భద్రతపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థుల్లో చైతన్యం పెరిగేలా ఉదాహరణలతో వివరించడం విశేషంగా నిలిచింది.కళాశాల ప్రిన్సిపాల్ జి.రాజసమ్మయ్య మాట్లాడుతూ.. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల జీవితాల్లో కీలక మార్పుకు దోహద పడతాయని అన్నారు.ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగిన విద్యార్థులే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా మారతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిద్దెల రవి, రాంబాబు,సిబ్బంది,డివైఎఫ? జిల్లా కార్యదర్శి కాళంగి హరికృష్ణ పాల్గొని రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడంలో తమ వంతు పాత్ర పోషించారు.

## ఫరీద్ పేట్ లో సీఎం కప్ ను ప్రారంభించిన సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి...







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలంలోని పరిద్ పేట గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సీఎం కప్ క్రీడలను స్థానిక సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ కోలా బాలా గౌడ్ లు గురువారం ప్రారంభించారు. పాఠశాలలో వాలీబాల్, కబడ్డీ, కోకో, ఇతర క్రీడలలో విద్యార్థులు పాల్గొన్న వారిని చేతిలో చేతులు వేసి కరచాలనం చేశారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామీణ విద్యార్థుల క్రీడలను వెలికి తీసేందుకు సీఎం కప్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు గ్రామీణ స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏపీలో భూముల మార్కెట్ విలువ పెంపు.. ఫిబ్రవరి 1 నుంచి అమలు

ఏపీలో భూముల మార్కెట్ విలువను ప్రభుత్వం మరోసారి పెంచింది..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** ఈ సవరించిన విలువలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ ఈ మేరకు మెమో జారీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది రెండోసారి భూముల మార్కెట్ విలువల పెంపు. ఈ పెంపుతో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ విభాగం ద్వారా ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.13,150 కోట్లకు పైగా ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

అఖండ భూమి

శుక్రవారం 23-01-2026

## డాక్టర్.దారా.సుదీర్ పర్యవేక్షణలో నందికొట్కూరులో వైఎసర్సీపీ పునర్నిర్మాణం



**నందికొట్కూరు జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు నియోజకవర్గ వైఎస?ర్సీపీ సంస్థాగత నిర్మాణ సమావేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్.దారా.సుదీర్ ఆధ్వర్యంలో జరిగింది. నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు బుడ్డా.శేషిరెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. పార్టీఅధ్యక్షులు వైఎస్. జగన్?మోహన్?రెడ్డి ఆదేశాల మేరకు గ్రామం నుంచి మండల స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేయాలని డాక్టర్. దారా.సుదీర్ తెలిపారు. అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు తగిన అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం హామీలు, అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టినా వైఎస?ర్సీపీ కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. వైఎస్ జగన్?మోహన్?రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగాచేసుకునేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సిబ్బందిపై కడప డిపిటివోకక్ష సాధింపు చర్య మానుకోవాలి

- బస్టాండ్ భవనంలో ఆర్టీసీ సిబ్బంది రిలే నిరాహార దీక్ష
- ఎనంయు డిపో కార్యదర్శి జి.వి..రత్నం



**నందికొట్కూరు జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** కడప డిపిటివో దాదాపు మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండా కడప రీజినల్ లోని ఆర్టీసీ సిబ్బందిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని సిబ్బందిపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఏపీ పి టి డి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కార్యదర్శి జి.వి..రత్నం, ప్రెసిడెంట్ ఆర్ .జనార్ధన్, ట్రెజరర్ డి .బుగ్గ నారాయణ లు అన్నారు . గురువారం స్థానిక బస్టాండ్ ఆవరణలో ఏపీ పి టి డి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా రీజినల్ కమిటీ మెంబర్ పబ్బతి సుధాకర్, చీఫ్ అడ్వైజర్ వైడియర్ స్వామి లు మాట్లాడుతూ కడప జోన్ లో ఉన్న అన్ని డిపోలలో ఉద్యోగ భద్రత సర్కులర్ 1/2019 అమలు చేయాలన్నారు డ్రైవర్,కండక్టర్ మరియు మెకానికులకు ప్రమోషన్ సంబంధించి న్యాయప్రక్రియ ద్వారా వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. జోన్ పరిధి నందు ఉన్న అన్ని కేటగిరీలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలన్నారు. కండక్టర్ పి .లుథియమ్మ ను విధుల నుండి అక్రమంగా తొలగించిన అలిపిరి డిపో మేనేజర్ పై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కండక్టర్ కృష్ణ పై కక్ష సాధింపుకు పాల్పడిన వాకాడు డిపో మేనేజర్ మరియు తిరుపతి జిల్లా డిపిటివో లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా సిబ్బందికి జీవో ఎంఎస్ 70 చైల్డ్ కేర్ సెలవులు మంజూరు చేయాలన్నారు. ఈ దీక్షలో లీగల్ అడ్వైజర్ శ్రీను ,పబ్లిక్ సిటీ సెక్రెటరీ విజయుడు డ్రైవర్ లు కె.వెంకటేశ్వర్లు, మహమ్మద్, కండక్టర్ ఇస్మాయిల్ మహిళా కండక్టర్లు పుష్పావతి, నిర్మల, దేవి తదితరులు పాల్గొన్నారు.

## నందికొట్కూరులో ఫర్టిలైజర్ షాపుపై ఆకస్మిక తనిఖీలు

రికార్డులు సరిగా లేకపోవడంతో ఎరువుల అమ్మకాలు నిలుపుదల..



**నందికొట్కూరు జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు మండల కేంద్రంలో గురువారం మల్లికార్జున ఏజెన్సీస్ ఫర్టిలైజర్ షాపును వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. నందికొట్కూరు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం. గిరీష్, స్థానిక వ్యవసాయ అధికారి ఏవో షేక్ షావలి ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా షాపులోని ఎరువుల నిల్వలు, అమ్మకాలకు సంబంధించిన రికార్డులను అధికారులు వెరిఫై చేశారు. రికార్డులు సరైన విధంగా లేనట్లు గుర్తించడంతో వెంటనే ఎరువుల అమ్మకాలను నిలిపివేశారు. ఈ సందర్భంగా 10-26-26 ఎరువులు 4.35 మెట్రిక్ టన్నులు, 20-20-0-13 ఎరువులు 3.85 మెట్రిక్ టన్నుల స్టాక్?ను అమ్మకాలకు అనర్హంగా ప్రకటించారు. నిలుపుదల చేసిన ఈ ఎరువుల మొత్తం విలువ రూ.2,68,750/-గా అధికారులు తెలిపారు. నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సిందేనని, రైతులను మోసం చేసే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ అధికారులు హెచ్చరించారు.

## గణతంత్ర దినోత్సవం రోజున మాంస విక్రయాలపై నిషేధం..కమిషనర్ వెంకట్రామిరెడ్డి

నందికోట్కూరులో అన్ని మాంస దుకాణాలు, హోటళ్లకు మున్సిపాలిటీ ఆదేశాలు..



**నందికొట్కూరు జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికోట్కూరు పట్టణంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మాంస విక్రయాలపై నిషేధం విధిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 26, తేదీన జంతువధ, మాంస విక్రయాలు పూర్తిగా నిషేధించబడినట్లు స్పష్టం చేశారనీ మున్సిపాలిటీ కమిషనర్ వెంకట్రామిరెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందికోట్కూరు పట్టణంలో ఉన్న అన్ని జంతువధశాలలు, మటన్, చికెన్, చేపలు తదితర మాంసాహార వస్తువులు విక్రయించే దుకాణాలు, బిర్యానీ పాయింట్లు, హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు జనవరి 26న పూర్తిగా మూసివేయాలని మున్సిపాలిటీ ఆదేశించింది. ఆదేశాలను అతిక్రమించి మాంస విక్రయాలు జరిపినట్లయితే సంబంధిత షాపు యజమానులపై జరిమానా విధించడంతో పాటు ట్రేడ్ లైసెన్సును రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. పట్టణ ప్రజలు, వ్యాపారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలన్నారు.

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**బూర్గంపాడు, జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** సారపాక పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో తెలంగాణ కార్మిక సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...ఇవాళ దేశంలో అనేకమైన సవాళ్లు ఎదుర్కోవాల్సిన పరిస్థితి, కేంద్ర బిజెపి ఎన్డీఏ కూటమి ప్రజల పైన భారాలు మోపుతున్నారని,కేంద్రం బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాల రాయడమే కాక రాష్ట్రాల హక్కులను హరిస్తు చట్టాలను చేసింది ఒకవైపు ప్రజా సంక్షేమం వల్లి చేస్తూనే 11 సంవత్సరాలు పాలనలో కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చింది చివరికి ప్రభుత్వం అదాని అంబానీ వంటి బడా పెట్టుబడి దారులకు కట్ట బెడుతున్నది అత్యంత ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్ లను అమ్ములు, విద్యుత్తు సవరణ, చట్టం విత్తనం బిల్లు, విబి జి రామో జీ చట్టం, భీమా రంగలోనికి 100% విదేశీ పెట్టుబడులకు అనుమతి అణు రంగాల్లోని కి ప్రైవేట్ కంపెనీలకు అనుమతినిస్తూ అణు చట్టం చేసింది వీటికి వ్యతిరేకంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు రైతు సంఘాలు పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా దేశాలు వారిగా జరిగే ఆందోళనలో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలు ప్రజాస్వామ్య వాదులు భాగస్వాములు కావాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం మండల కార్యదర్శి పాపినేని సరోజన, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఎస్.కెఅబిదా, సిఐటియు మండల కమిటీ సభ్యులు కనకం వెంకటేష్,వై అప్పారావు,ఎస్.కె హుస్సేన్, రాధా, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## బాదేపల్లి మార్కెట్ లో వేరుశెనగకు రికార్డు ధర

రూ. 9,865 పలికిన వేరుశెనగ -- రైతు బొడ్డు వెంకటయ్యకు సన్మానం



**మహబూబ్ నగర్. జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** వ్యవసాయ మార్కెట్ కమిటీ బాదేపల్లి పరిధిలో వేరుశెనగకు ఈరోజు అత్యధిక ధర లభించింది. బోయినపల్లి గ్రామానికి చెందిన రైతు బొడ్డు వెంకటయ్య మార్కెట్?కు తీసుకొచ్చిన వేరుశెనగలకు క్వింటాల్?కు రూ. 9,865 ధర రావడం విశేషం. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతు బొడ్డు వెంకటయ్యను ఘనంగా సన్మానించారు. రైతులు నాణ్యమైన పంటలను మార్కెట్?కు తీసుకువస్తే మెరుగైన ధరలు లభిస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎ. రాజేందర్ గౌడ్, పాలక వర్గ సభ్యులు ఖాజా అలిమోద్దీన్, రాజు నాయక్, సునీల్, వన్నాము కృష్ణయ్య, బంగారు, కిషోర్, నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి, సిబ్బంది మరియు వ్యాపారస్తులు పాల్గొన్నారు. రైతులకు మద్దతుగా మార్కెట్ కమిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

# జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ ఆధ్వర్యంలో "ఆరైవ్ లైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం









పోలేపల్లి సెజ్ ఆమ్నీల్ ఆంకాలజీ సిబ్బందికి రోడ్డు భద్రతపై అవగాహన

**మహబూబ్ నగర్. జనవరి 22. (అఖండ భూమి న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి ప్రారంభించిన ఆరైవ్ లైవ్ నినాదం మేరకు పట్టణాలలో మరియు పల్లె పల్లెనా ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ క్రమంలో, రాజాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలేపల్లి సెజ్ ఆమ్నీల్ ఆంకాలజీ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బందికి రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

**హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం తప్పనిసరి.**

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ మాట్లాడుతూ, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం వల్ల కలిగే లాభాలను వివరించారు. అలాగే ట్రిబుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం మరియు రాంగ్ రూట్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై హెచ్చరించారు. ముఖ్యంగా హైవేల్లో ప్రయాణించే వారు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

**అనంతరం ఎస్పీ రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.**

ఈ కార్యక్రమంలో కంపెనీ సీనియర్ జనరల్ మేనేజర్ లక్ష్మణ్ గుహీలోత్, జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున గౌడ్, రాజాపూర్ ఎస్?ఐ శివానందం గౌడ్, పోలీసు సిబ్బంది, కంపెనీ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భూభారతి చట్టం భూముల రీసర్వే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** గాంధారి మండలం చెన్నాపూర్ గ్రామంలో భూభారతి చట్టం కింద చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొన్నారు. భూభారతి చట్టం అమలులో భాగంగా పైలట్ ప్రాజెక్ట్?గా చెన్నాపూర్ గ్రామాన్ని ఎంపిక చేసి, గ్రామ పరిధిలోని మొత్తం 506 ఎకరాల భూములను రీసర్వే చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భూభారతి చట్టం ద్వారా రైతుల భూములకు సంబంధించిన గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుతూ, నిజమైన భూ యజమానుల పేర్లను అధికారికంగా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో ధరణి పోర్టల్ అమలుతో అనేక మంది రైతులు భూములు కోల్పోయారని, తప్పుడు సర్వే నంబర్ల కారణంగా బ్యాంకుల నుంచి రుణాలు పొందలేని పరిస్థితులు ఎదురయ్యాయని విమర్శించారు. భూముల సమస్యల పరిష్కారం కోసం రైతులు ఎంఆర? కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ధరణి వ్యవస్థలోని లోపాలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అసెంబ్లీలో ప్రస్తావించడమే కాకుండా, ఎల్లారెడ్డి నియోజకవర్గ రైతుల భూ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి వివరించినట్లు తెలిపారు. స్పందించిన ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా ప్రతీ రైతు భూమిని రీసర్వే చేయాలని నిర్ణయించడంతో, పైలట్ ప్రాజెక్ట్?గా చెన్నాపూర్ గ్రామాన్ని ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ కీలక నిర్ణయానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి ఎమ్మెల్యే మదన్ మోహన్ కృతజ్ఞతలు తెలిపారు.

# మహబూబ్ నగర్ లో యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం







యువతే కాంగ్రెస్ బలమని స్పష్టం చేసిన జక్కిడి శివచరణ్ రెడ్డి

**మహబూబ్ నగర్. జనవరి 22. (అఖండ భూమి న్యూస్) :** మహబూబ్?నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం ఉత్సాహంగా జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పార్టీ భవిష్యత్తులో యువత పాత్ర కీలకమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత యువతదేనని పేర్కొన్నారు. రానున్న రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు యువజన కాంగ్రెస్?ను మరింత శక్తివంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆవేజ్ ఉమర్ కొత్వాల్ పాల్గొని ప్రసంగించారు. పార్టీ అభివృద్ధి, యువతను సంఘటితం చేయడం, ప్రజా ఉద్యమాలపై దృష్టి సారించాలని నాయకులు సూచించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా, పట్టణ నాయకులు, కార్యకర్తలు, పలువురు సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## అయోధ్య శ్రీ రామ మందిర ద్వితీయ వార్షికోత్సవం

జెడ్పీహెచ్?ఎస్ సల్కర్?పేట్?లో ప్రత్యేక కార్యక్రమం



**గండీడ్. జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** అయోధ్యలో వెలసిన శ్రీ రామ మందిర ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గండీడ్ మండల పరిధిలోని జెడ్పీహెచ్?ఎస్ సల్కర్?పేట్ పాఠశాలలో బుధవారం ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లల్లో భక్తి భావం, నైతిక విలువలు, సంస్కారాలు పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో హనుమాన్ చాలీసా పారాయణం చేయించారు. అనంతరం శ్రీ రాముని ఆదర్శ జీవితం, ఆయన అనుసరించిన ధర్మ మార్గం, సత్యం, న్యాయం, త్యాగం వంటి విలువలపై వక్తలు వివరించారు. హనుమంతుని అపార భక్తి, సేవాభావం, క్రమశిక్షణ విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ప్రస్తుత సమాజ పరిస్థితుల్లో పిల్లలు మంచి అలవాట్లకు దూరమవుతున్న నేపథ్యంలో చిన్నతనంలోనే భక్తి భావం, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడం ఎంతో అవసరమని వక్తలు పేర్కొన్నారు. శ్రీ రాముని జీవన విలువలను అనుసరించడం ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని, సమాజంలో సన్మార్గం విస్తరిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నైతిక విలువలు, దేశభక్తి పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వీహెచ్?పీ, బజరంగ్?దళ్ కార్యకర్తలు సంయుక్తంగా నిర్వహించగా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కొంరెడ్డిపల్లిలో పేదవారి సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ -- లబ్ధిదారుల్లో ఆనందోత్సాహాలు



**గండీడ్. జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** కొంరెడ్డిపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న పేదల కల కాంగ్రెస్ ప్రభుత్వంలో సాకారం అయింది. ఇళ్లులేక వానకు, ఏండకు ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా శుభవార్త అందింది. ఈ సందర్భంగా కొంరెడ్డిపల్లిలో లబ్ధిదారులు అవుసుల శకుంతలకు ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను స్థానిక కాంగ్రెస్ నాయకులు అధికారికంగా అందజేశారు. ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ జీవితాల్లో కొత్త వెలుగు నింపిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇళ్ల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూసిన తమకు ఎట్టకేలకు సొంతింటి అవకాశం లభించిందని, ఇకపై వానా-ఏండా అన్న తేడా లేకుండా భద్రంగా జీవించగలుగుతామని లబ్ధిదారులు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు సందర్భంగా గ్రామ నాయకులు, ప్రజలు, యువకుల ఆధ్వర్యంలో గ్రామంలో శుభసూచకంగా ముగ్గులు వేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రాంచందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలేకడి వెంకటయ్య, శాఖ వెంకటయ్య, బద్దుల రాజు, బొంబాయి వెంకటయ్య, పెల్కల వెంకటయ్య, చిన్న గంగయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు టైగర్ రవీందర్, బీఆర్?ఎస్ నాయకులు దొంగల ఆంజనేయులు, ఎముక వెంకట్రాములు, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక, సామాజిక స్వావలంబనకు ఒయాసిస్ కృషి చేస్తోంది : ప్రత్తిపాటి









మాజీ శాసనసభ్యురాలు, ప్రముఖ వైద్యురాలు కందిమళ్ల జయమ్మకు సేవాభావం మెండు : ప్రత్తిపాటి

త్వరలోనే ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళలకు 500 కుట్లు మిషన్ల అందించనున్నాం : ప్రత్తిపాటి

ప్రతి మహిళా ఆదాయ వ్యయాలపై అవగాహన పెంచుకోవాలి : కలెక్టర్ కృతికా శుక్లా

**చిలకలూరిపేట జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** మహిళల ఆర్థిక, సామాజిక స్వావలంబనే లక్ష్యంగా, వారి ఆర్థిక పురోగతే ధ్యేయంగా ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ కృషిచేస్తోందని, సేవాభావం మెండుగా ఉన్న మాజీ శాసనసభ్యురాలు, ప్రముఖ వైద్యురాలు కందిమళ్ల జయమ్మ స్వచ్ఛంద సంస్థ ద్వారా నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని నన్నపనేని చౌదరయ్య కల్యాణ మండపంలో జరిగిన ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ 19 వార్షికోత్సవ వేడులకు జిల్లాకలెక్టర్ కృతికా శుక్లా, మాజీమంత్రి ప్రత్తిపాటి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఆర్గనైజేషన్ సభ్యులు, ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగించారు

**ప్రభుత్వ ఆధ్వర్యంలో 500 కుట్లు మిషన్ల పంపిణీ : ప్రత్తిపాటి**

త్వరలోనే ప్రభుత్వ ఆధ్యర్వంలో మహిళలకు 500 కుట్లు మిషన్లు పంపిణీ చేయనున్నామని, అలానే ఒయాసిస్, ఆసిస్ట్ వంటి స్వచ్ఛంద సంస్థల సహకారంతో మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రత్తిపాటి చెప్పారు. ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సభ్యులంతా మహిళలని, వారంతా తమ కాళ్లపై తాము నిలబడి కుటుంబాలకు అండగా ఉంటున్నారని తెలిసి వారిని ప్రోత్సహించేందుకే ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా విచ్చేశారని ప్రత్తిపాటి చెప్పారు.

**ప్రతి మహిళా తన ఆదాయవ్యయాలపై అవగాహన పెంచుకోవాలి : కృతికా శుక్లా**

ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సేవాకార్యక్రమాలు తననెంతో ఆకట్టుకున్నాయని, డబ్బు కంటే విలువైనది సమయమని, దాన్ని సరిగా సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా నిరక్షరాస్యులైన ప్రతి మహిళా విద్యాభ్యాసంలోనూ రాణించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా సూచించారు. వయసుతో పనిలేకుండా ప్రతి ఒక్కరూ చదవడం, రాయడం నేర్చుకోవాలన్నారు. అలానే ప్రతి మహిళా తన ఆదాయ వ్యయాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఒయాసిస్ వెల్ఫేర్ సంస్థ సభ్యులు, విద్యాబోధన.. బాల్య వివాహాల నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆమె సూచించారు. అలానే గర్భిణులు, సాధారణ మహిళలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల్లోని మహిళలు, వారి పిల్లల భవిష్యత్ మెరుగుపరచడమే లక్ష్యంగా ఒయాసిస్ సభ్యులు తమ సేవలు కొనసాగించాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తోట రాజా రమేష్, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, కందిమళ్ళ జయమ్మ, కరణం విజయ, మారెళ్ల ఇందిరా, పఠాన్ కరీమా, పుప్పాల రమాదేవి, షేక్ షబిరున్, కోలా విజయలక్ష్మి, డాక్టర్ మధులత, కాటన్ రహమాన్, పఠాన్ యూసుఫ్ మరియు తదితర సభ్యులు పాల్గొన్నారు.

# బాలికల ఆరోగ్య పరిరక్షణే మా ప్రథమ లక్ష్యం...ప్రత్తిపాటి



శ్రీరామ్ స్కూల్, రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం, ఇంటర్నేషనల్ క్లబ్ చిలకలూరిపేట మరియు ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులను అభినందన



**చిలకలూరిపేట జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** శ్రీరామ్ స్కూల్ వారి సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం, ఇంటర్నేషనల్ క్లబ్ చిలకలూరిపేట మరియు ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1015 మంది బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ కార్యక్రమం చిలకలూరిపేట పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్ లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ "బాలికల ఆరోగ్య పరిరక్షణే మా ప్రథమ లక్ష్యం. రేపటి తల్లులైన నేటి బాలికలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం బలంగా ఉంటుంది. సర్వైకల్ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధిని నివారించేందుకు ముందస్తుగా చేపట్టిన ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుంది" అని అన్నారు. ఇంత భారీ సంఖ్యలో బాలికలకు ఉచితంగా వ్యాక్సిన్ అందించడం గొప్ప సేవా భావానికి నిదర్శనమని, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన శ్రీరామ్ స్కూల్, రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం, ఇంటర్నేషనల్ క్లబ్ చిలకలూరిపేట మరియు ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి ప్రజారోగ్య కార్యక్రమాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని, బాలికల ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం మరియు సేవా సంస్థలు కలిసి ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర? డాక్టర్ రాంప్రసాద్ , కొల్లా సింగారం గారు, డాక్టర్ కందిమళ్ళ జయమ్మ , డాక్టర్ ఇందిరా మారెళ్ళ తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. బాలికల ఆరోగ్యం కోసం సమిష్టి కృషి అవసరమని వారు పేర్కొన్నారు.

# కోటప్పకొండలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన: చరణ్ తేజ ఘన స్వాగతం





**చిలకలూరిపేట జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండను సందర్శించారు. త్రికోటేశ్వర స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, రాష్ట్ర ప్రజల క్షేమం కోసం స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా కోటప్పకొండ పరిసర ప్రాంతాలు జనసైనికుల కోలాహలంతో సందడిగా మారాయి.

**ఆత్మీయ ఆలింగనం...**

పవన్ కళ్యాణ్ రాకను పురస్కరించుకుని, జనసేన పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ కొండపైకి చేరుకోగానే చరణ్ తేజ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. ఈ క్రమంలో యువ నాయకుడి ఉత్సాహాన్ని, పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతను గుర్తించిన పవన్ కళ్యాణ్, చరణ్ తేజను ఆత్మీయంగా హత్తుకున్నారు. ఈ దృశ్యం అక్కడ ఉన్న కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

**జ్ఞాపిక బహుకరణ**

స్వామివారి దర్శనం అనంతరం, చరణ్ తేజ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు తనకి ఇష్టమైన దైవం వారాహి అమ్మవారి విగ్రహాన్ని బహుకరించి గౌరవించారు. తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలకు పవన్ కళ్యాణ్ సంతోషం వ్యక్తం చేస్తూ, చరణ్ తేజను అభినందించారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీ బలోపేతానికి యువత పోషిస్తున్న పాత్రను ఈ సందర్భంగా కొనియాడారు. భక్తిభావం మరియు రాజకీయ ఉత్సాహం కలగలిసిన ఈ పర్యటన, చిలకలూరిపేట జనసేన శ్రేణుల్లో పెద్ద ఎత్తున జోష్ నింపింది. ముఖ్యంగా యువ నాయకత్వానికి పవన్ కళ్యాణ్ ఇస్తున్న ప్రాధాన్యతను ఈ భేటీ మరోసారి చాటిచెప్పింది.

# నడింపల్లి లో ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలలో ఉచిత వైద్య సేవలు ప్రారంభించిన

అనగాని సత్య ప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్



**(రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని నడింపల్లి గ్రామంలో పేదవారికి ఉచిత వైద్య సేవలు అందించడం ఎంతో అభినందనీయమని తోటి వారికి ఆదర్శనీయమని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని నడింపల్లి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీ మధుసూదన సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సహకారంతో నేత్ర వైద్యశాలలో ఏర్పాటుచేసిన ఉచిత ప్రాథమిక ఆరోగ్య సేవా కేంద్రాన్ని అనగాని శివప్రసాద్ ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా ఉచితంగా బిపి ,షుగర్, హెచ్ బి తదితర పరీక్షలు సకాలంలో ఉచితంగా నిర్వహించి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలు రోజువారి సాధారణ వ్యాధులతో బాధపడే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎల్.వి ప్రసాద్ నేత్ర వైద్యశాల నిర్వాహకులు సిబ్బందికి మరియు శ్రీ మధుసూదన సాయి మెడికల్ ఇన్స్టిట్యూట్ వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది, రేపల్లె మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోగినేని వసుధ, కేశన రామకృష్ణ ,పులి ఏడుకొండలు, వీరంకి శివ, పేరం శంకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బీమా చెక్కు అం దజేత

కుటుంబ యజమాని మరణిస్తే ఆకు టుంబానికి పెద్దదిక్కుగా శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్.



**పత్తికొండ జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ మండల పరిధిలోని అగ్రహారం గ్రామానికి చెందిన అంద్రీ తిక్కయ్య 2024 సం.డిసెంబర్ లో గుంత కల్ బ్రాంచ్ నందు ఇరవై వేలరూపాయ ల శ్రీరామలైఫ్ ఇన్సూరెన్స్ లో ప్రిమి యం చెలించి పాలసీ తీసుకున్నారు.ఆ వ్యక్తి 2025 నవంబర్ నెలలో గుండె పో టుతో మరణించారు.తమ భార్య అంద్రీ ప్రవీణ నామిని ఉండడంతో గురువారం పత్తికొండ పట్టణంలో ఆనంతపురం ఏ జీఎం రాజవర్ధన్ రెడ్డి,గుంతకల్ డివిజన్ మేనేజర్ లాల్ సాబ్ ఆధ్వర్యంలో బాధి తురాలకు 3,64,650.వేల రూపాయలు చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కుటుంబలో ప్రతి ఒక్కరు కూడా లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకో వలసిన అవసరం ఎంతైనా ఉందని అ న్నారు,ఇన్సూరెన్స్ అనేటువంటిది కు టుంబంలో ఒక భాగమని దీన్ని ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకో వాలని సూచించారు.కుటుంబ ఆపద సమయంలో బీమా కుటుంబానికి ధీమా గా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో డివోలు ఎం.సాల్ రంగడు,చిన్న లాలు స్వామి, బ్రాంచ్ మేనేజర్ హనుమంతు, నాగేశ్వరరావు,బీడీలు రమేష్ నాయు డు, హరి,ఏజెంట్లు శంకర్,గిడ్డయ్య,వెంకటేష్,శాంతకుమారి,రూతు,తదితరులు పాల్గొన్నారు

# వినాయక నగర్ కాలనీలో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఏ ఎస్ పి చైతన్య రెడ్డిలిల

అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న కాలనీ అని ప్రశంసలిల..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** వినాయక నగర్ కాలనీలో సీసీ కెమెరాలు చైతన్య రెడ్డి ప్రారంభించడం జరిగింది ఏ ఎస్ పి గారు మాట్లాడుతూ కాలనీ వాసులందరూ ఇంటికి తల 1500 రూపాయలు కలెక్ట్ చేసుకొని సొంతగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం ప్రతి కాలనీ తమ రక్షణ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకొని పోలీసులకు సహకరించవలసిందిగా కోరారు. సీఐ నరహరి గారి సహకారంతో సీసీ కెమెరాలును ఏర్పాటు చేసుకోవడం జరిగింది. సిఐ మాట్లాడుతూ చెప్పగానే స్పందించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నందుకు కాలనీవాసులు అందరికీ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు చింతల లింగం మాట్లాడుతూ ప్రస్తుతం 12 కెమెరాలను కాలనీలో ఏర్పరచడం జరిగింది. రెండో విడతలో ఇంకొక 20 కెమెరాలను ఏర్పాటు చేసుకుంటామని కాలనీ వాసుల అందరి సహకారంతో ఈ కెమెరాలను ఏర్పాటు చేశారు. వినాయక నగర్ కాలనీలో ఏ కార్యక్రమమైనా అందరూ కలిసి నిర్వహించడం వల్ల అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నామని కాలనీ అధ్యక్షులు చింతల లింగం చెప్పారు ఈ కార్యక్రమంలో కాలనీ కోశాధికారి సునీల్ కుమార్ కాలనీ ప్రధాన కార్యదర్శి షాదుల్లా, అడ్వకేట్ తిరుపతి,రామకృష్ణ రాజు,రంజిత్, కే శ్రీనివాస్, నరేష్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కమలాకర్ రెడ్డి, సంజీవ్, విజయ పాల్ రెడ్డి నరసయ్య, దత్తు ,ప్రవీణ్ ,రమేష్, శ్రీనివాస్, పొన్నాల, కిషన్, స్వామి16 వార్డ్ మాజీ కౌన్సిలర్ వంశీ 15వ వార్డు మాజీ కౌన్సిలర్ రామ్మోహన్ , మహిళలు పాల్గొన్నారు

# అగ్నిప్రమాద బాధితులను ఆదుకున్న అధికారులు




**యర్రగొండపాలెం జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం మండలంలోని గంజివారిపల్లి పంచాయతీలోని చెన్నుపల్లి గూడెంలో నిన్న జరిగిన అగ్ని ప్రమాదంలో కుడుముల చిన్న అంకన్న గుడిసె కాలిపోగా మానవతాదృక్పదంతో వెంటనే స్పందించిన సార్డ్స్ సంస్థ డైరెక్టర్ సునీల్ కుమార్ మరియు మండలస్థాయి అధికారులైన తహసీల్దార్ మంజునాధరెడ్డి,ఎంపిడిఓ శ్రీనివాసరావు,మండల విద్యాశాఖాధికారులు ఆంజనేయులు,మల్లునాయక్, వీసార్డ్స్ సంస్థ ప్రతినిధులు ఏపిఎం మందా మరియబాబు,అంజయ్య వారి కుటుంబానికి అవసరమైన అన్ని రకాల నిత్యవసర సరుకులు, వంట పాత్రలు అందజేసి మానవత్వం చాటుకున్నారు. దీనితో అల్లిపాలెం గూడెంవాసులు వీరికి కృతజ్ఞతలు తెలియజేసారు

# హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు




**కొయ్యూరు అల్లూరి జిల్లా జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 25న ఉమ్మడి విశాఖ జిల్లాలో రథసప్తమి వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ చల్లా సత్యనారాయణ తెలిపారు. ఈనెల 25 రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో విశాఖపట్నం మురళినగర్ నందు గల వైశాఖి స్పోర్ట్స్ పార్కు నందు, అలాగే అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం అరిపాక సూర్య ప్రకాష్ హై స్కూల్ ప్రాంగణంలో ఈనెల 25 ఆదివారం ఉదయం 6 గంటల నుండి రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయం ఆదిత్య హృదయ పారాయణ, సూర్య నమస్కారాలు, ధార్మికోపన్యాస కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. రథసప్తమి వేడుకలకు సంబంధించిన పోస్టర్ను కార్యాలయ సిబ్బందితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ప్రోగ్రామ్ అసిస్టెంట్ సత్యనారాయణ కోరారు.

# వైసీపీ నాయకులు కార్యకర్తలతో సమా వేశం నిర్వహించిన.మాజీ ఎమ్మెల్యే.కం గాటి శ్రీదేవమ్మ



**పత్తికొండ జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** వైసిపి పార్టీని మరింత బలోపే తం చేసేందుకు సచివాలయాన్ని ఒక క్లస్టర్?గా తీసుకొని కమిటీల నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని పత్తి కొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు గురువారం పత్తికొండ స్థానిక స్వగృహంలో వైసిపి పార్టీ నాయకుల స మావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ.ప్రతి కమిటీలో పార్టీ కోసం నిరంతరం కష్టపడి పనిచేసే నాయకులు,కార్యకర్తలకు తప్పనిసరిగా అవకాశం కల్పించాలని సూచించారు.కే వలం పదవుల కోసమే కాకుండా,ప్రజల మధ్య ఉండి పార్టీ అభివృద్ధికి అంకిత భావంతో పనిచేసేవారికే ప్రాధాన్యత ఇ వ్వాలని అన్నారు.గ్రామస్థాయి నుంచి పట్టణస్థాయి వరకు సంస్థాగతంగా వైఎ స?ర్ పార్టీని మరింత పటిష్టంగా తీర్చి దిద్దాలని పిలుపునిచ్చారు.ప్రజా సమ స్యలపై నిరంతరం పోరాడే విధంగా ప్రతి కమిటీ పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు,శ్రీరంగడు,సోమశేఖర్,ఎంపీపీ,ఎం,నారాయణదాసు,మండల కన్వీనర్, కా రం నాగరాజు,శాబ్దిన్ నూరుభాష, మం డల కో ఆప్షన్ నెంబర్ నజీర్,షరీఫ్,గణ పతి వార్డు మెంబర్లు తదితరులు పాల్గొ న్నారు

# చిలకలూరిపేటలో మొదటిసారి శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

అధ్యక్షులు డాక్టర్ సురేష్ కుమార్



**చిలకలూరిపేట జనవరి 22 ( అఖండ భూమి న్యూస్):** శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు జనవరి 23 నుంచి 29 వరకు దేవస్థానంలో వైభవంగా నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. చిలకలూరిపేటలోమొట్టమొదటిసారి జరుగుతున్న ఈ బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా, రమణీయంగా, కమనీయంగా నిర్వహిస్తామని డా.సురేష్ కుమార్ పేర్కొన్నారు. ఆరు రోజుల పాటు జరిగే ఈ క్రతువులో నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి, స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొనాలని అధ్యక్షులు కోరారు.భక్తులందరూ ఈ అవకాశాన్ని పొంది, స్వామివారి ఆశీస్సులు పొందాలని డా.సురేష్ కుమార్ ఆహ్వానించారు. ఈ సమావేశంలో కళ్యాణ మండపం సెక్రటరీ చేవూరి కృష్ణమూర్తి. శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ కళ్యాణం వెంకటేశ్వాస్వామి దేవస్థానం అధ్యక్షులు ఆలపాటి కాలేషా. సెక్రటరీ చిలకల రామాంజనేయులు. ట్రెజరర్ రాచమల్లు సురేష్. ప్రధాన అర్చకులు పి.వెంకట రామకృష్ణ. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త కోటేశ్వరరావు. సెక్రెటరీ రాచమల్లు సూర్యారావు.ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొత్తమాసు శ్రీనివాసరావు. సభ్యులు మేళ్ల చెరువు పవన్ కుమార్.కోట ప్రతాప్ కుమార్ .కొప్పురావురి రామకృష్ణ.ఏం గోపాల్.సామ లలిత.భవనాసి లావణ్య తదితరులు పాల్గొన్నారు

# అగ్నిప్రమాదంలో దగ్ధమైన బంకుల య జమానులను పరామర్శించిన.మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ



**పత్తికొండ జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ పటంలోరెండు రో జుల క్రితం పోలీసు స్టేషన్ వెనుక ఉన్న పచ్చ బంక్ మరియు మిగిలిన బంకులు విద్యుత్ సర్క్యూట్ వల్ల దగ్ధమైన బం కులను గురువారం మాజీ ఎమ్మెల్యే కం గాటి శ్రీదేవమ్మ పరిశీలించి యజమాను లను పరామర్శించి వివరాలు అడిగి తె లుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితులను ప్రభుత్వం తక్షణమే నష్టపరహారం అందించి బాధి తులను ఆదుకోవాలని సంబంధిత ప్ర భుత్వ అధికారులతో ఫోన్ ద్వారా మా ట్లాడారు ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులుశ్రీరంగడు,సోమశేఖర్,ఎంపీపీ. నారాయణదాసు,మండల కన్వీనర్ కారం నాగరాజు,నుర్ భాష ,మద్దిలేటి వైసిపి నాయకులు కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్,జాయింట్ కలెక్టర్ లను భేటీ అయిన ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గ టీడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గురువారం నాడు మార్కాపురం పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి రాజబాబు మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులును భేటీ అయ్యి యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పలు సమస్యలను వారితో చర్చించారు.ఈ సమావేశం లో మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## ఓఎన్జిసి ఇ.డి గుప్తాతో శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ సమావేశం



యానాం జనవరి 22 (అఖండ భూమి న్యూస్): యానం నియోజక వర్గం అయిన దరియాలతిప్ప ఎస్సీ ఫీల్డ్ లేబర్ సొసైటీ భూములు వద్ద ఓఎన్జిసి పైపు లైన్ గ్యాస్ లీక్ అగ్నిప్రమాదం జరిగిన అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో గత 101 రోజులుగా బాలయోగికాలనీ, సీతారామనగర్, దరియాలతిప్ప, దొమ్మేటిపేట గ్రామాలకు చెందిన బాధితులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం చేస్తున్న రిలేదీక్షలకు సంబంధిత ఓఎన్జిసి సంస్థ స్పందించి పరిహారంపై తక్షణం నిర్ణయం 101 రోజులుగా గ్రామస్థుల నిరసనలపై స్పందించాలని శాసనసభ్యులు గొల్లపల్లి డిమాండ్ చేశారు.గురువారం ఒ. ఎన్.జి.సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రబలేషన్ గుప్తాతో గొల్లపల్లి గ్రామస్థులతో కలిసి సమావేశం జరిపి వివిధ అంశాలను చర్చించారు.ఇప్పటికే బాధితుల న్యాయమైన డిమాండ్లను నష్టపరిహారం పంపిణీ, గ్రామాల దత్తత, ఆరోగ్యభీమా తదితర అంశాలను కేంద్రస్థాయి అధికారులకు పుదుచ్చేరి కలెక్టర్ కు విన్నవించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా గుప్తా మాట్లాడుతూ ఈ సమస్యపై ఇప్పటికే ఒక కమిటీని నియమించామని దాని నివేదిక త్వరలోనే వస్తుందని తెలిపారు. దీనికి స్పందించిన శాసనసభ్యులు గొల్లపల్లి మాట్లాడుతూ డిమాండ్లను నెరవేర్చకపోతే తానే నిరహారదీక్షకు దిగుతానని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సబ్బతి లోకేష్, సబ్బతి శ్రీనివాస్,గిడ్ల బాలయోగి,కోరుకొండ ఆనందరావు,తిరుకోటి భైరవస్వామి,రేవు నాగేశ్వరరావు, అంబటి బాలయోగి, కోరుకొండ ఆనందరావు,తిరుకోటి భైరవస్వామి,రేవు నాగేశ్వరరావు, అంబటి కొండయ్య, మెల్లం చిన్న, నూకాంబరం,తదితరులు పాల్గొన్నారు.

## గోకవరం గుబ్బలమ్మ ఆలయం వద్ద భారీ ఉచిత వైద్య శిబిరం




**గోకవరం, జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం పరిధిలో ధరణి హాస్పటల్ ఆధ్వర్యంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు భారీ స్థాయిలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరాన్ని గోకవరం సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు ఆధ్వర్యంలో గుబ్బలమ్మ ఆలయం సమీపంలో ఏర్పాటు చేయనున్నారు. ఈ వైద్య శిబిరానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అలాగే గోకవరం మండలం, జగ్గంపేట నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలతో పాటు, నిపుణ వైద్యుల ద్వారా వివిధ రుగ్మతలకు సంబంధించిన పరీక్షలు, వైద్య సలహాలు అందించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఖరీదైన వైద్య సేవలు సులభంగా అందుబాటులోకి తీసుకురావడమే ఈ శిబిరం లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా గోకవరం సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు మాట్లాడుతూ, గోకవరం మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య శిబిరానికి హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు ఈ శిబిరం ద్వారా లబ్ధి పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా అయోధ్య రామాలయ వార్షికోత్సవ వేడుక



**కాట్రేనికోన జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** అయోధ్యలో నిర్మించిన రామాలయం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని మూడో సంవత్సరంలోకి అడుగు పెట్టింది. ఈ సందర్భంగా కాట్రేనికోనలో వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గెద్దనపల్లి గ్రామం నుండి ఉప్పూడి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. భజనలు చేస్తూపాటలు పాడుకుంటూ పుర వీధుల్లో భక్తులు చేసిన ర్యాలీ ఆకట్టుకుంది. చిన్నారులు రాముడు, సీత వేషాలు వేశారు. దారి పొడవునా పలువురు వీరికి స్వాగతం పలికారు. సుమారు 1500 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని ఉప్పూడి వరకు పాదయాత్ర చేశారు.

## శ్రీశైల దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు






**శ్రీశైలం జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా కళానిధి అకాడమి ఆఫ్ డాన్సు, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, మూషికవాహన, శివతాండవం, భో..శంభో, కాలభైరవాష్టకం తదితర గీతాలకు తనూజ, సాహితీ, ఎం.వి.ఎస్. తేజస్విని, అక్షర, రుగ్వేదిత, బిందుప్రియ, దేవిశిరిష తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## కరెంట్ షాక్ తో వ్యవసాయ కూలి మృతి

**క్రిష్ణగిరి జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** క్రిష్ణగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రైతుల పొలంలో వ్యవసాయ పనులు చేస్తున్న బి. చిన్న గిడ్డయ్య (39) అనే వ్యవసాయ కూలీ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై మృతి చెందాడని ఎస్సై జి. కృష్ణమూర్తి తెలిపారు. కోడుమూరు మండలం గోరంట్ల గ్రామానికి చెందిన బి. చిన్న గిడ్డయ్య భార్య పిల్లలు దేవనకొండ మండలం పి. కోటకొండ గ్రామంలో దేవర సందర్భంగా బంధువుల ఇంటికి వెళ్లాగా తాను మాత్రం గోరంట్ల గ్రామానికి చెందిన కున్నూరు చంద్రశేఖర్ కున్నూరు మాధులు అనే రైతుల పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా పంటకు నీరు పెట్టేందుకు విద్యుత్ మోటార్ స్విచ్ ఆన్ చేయగా విద్యుత్ షాక్ కు గురై కింద పడిపోయాడు. పొలం పక్కన ఉన్న వెంకటేష్ అనే వ్యక్తి గమనించి చిన్న గిడ్డయ్య సోదరుడైన హనుమన్నకు ఫోన్ చేసి విషయాన్ని తెలిపాడు. వెంటనే అతను మరికొంతమంది కలిసి హుటాహుటిన చికిత్స నిమిత్తం వెల్దుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# నందికొట్కూరు మార్కెట్ యార్డ్ లో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ముఖ్యఅతిథిగా...గిత్త. జయసూర్య,ఎమ్మెల్యే, నందికొట్కూరు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం.... గిత్త.జయసూర్య, ఎమ్మెల్యే, నందికొట్కూరు.




**నందికొట్కూరు జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణం మార్కెట్ యార్డ్ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య గురువారం ప్రారంభించారు ఎన్ సి సి ఎఫ్ -- ఏపీ మార్క్?ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాన్ని కెడిసిఎంఎస్ ఛైర్మెన్ నాగేశ్వరరావు యాదవ్?తో కలిసి ఎమ్మెల్యేగిత్త. జయసూర్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. కందులకు క్వింటాలుకు రూ.8,000 మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ పంటను నేరుగా రైతు సేవా కేంద్రాల ద్వారా మార్క్?ఫెడ్?కు విక్రయించాలని సూచించారు. రైతులు విక్రయించిన పంటకు సంబంధించిన నగదును నాలుగు రోజుల్లోనే నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. దళారులను నమ్మి మోసపోవద్దని, మార్క్?ఫెడ్ ద్వారానే పంటను విక్రయించాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వీరం ప్రసాదరెడ్డి, నందికొట్కూరు మండలం టిడిపి కన్వీనర్ మాండ్ర. సురేంద్రనాథ్ రెడ్డి, కాతా రమేష్ రెడ్డి, పలుచాని మహేశ్వర్ రెడ్డి, మత్తుజావలి, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, షకీల్ అహ్మద్, వివిధ మండల స్థాయి నాయకులు, వ్యవసాయ అధికారులు, మార్క్?ఫెడ్ సిబ్బంది, కార్యకర్తలు, అభిమానులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలకు ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, జిల్లాఎస్పీ కృష్ణారావు





ముగ్గురు ఉన్నతాధికారుల్ని ఘనంగా సన్మానించి, మొమెంటోలు అందజేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ప్రత్తిపాటి ఫౌండేషన్ మరియు ఎడ్ల పందేల నిర్వాహకులు.

పోటీల నిర్వహణ, జన నియంత్రణ, ట్రాఫిక్ సమస్యలకు పోలీస్ వారు అందిస్తున్న సహాయసహకారాలు, సేవలను కొనియాడిన నిర్వాహకులు

**చిలకలూరిపేట జనవరి 22( అఖండ భూమి న్యూస్):** సబ్ జూనియర్స్ విభాగంలో గెలుపొందిన విజేతలకు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి, పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావులు మాజీమంత్రి ప్రత్తిపాటితో కలిసి సంయుక్తంగా నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. బహుమతులు అందించిన అనంతరం ఎమ్మెల్యే ప్రత్తిపాటి.. ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు, ఎడ్ల పందేల నిర్వాహకులు ముగ్గురు ఉన్నతాధికారులను ఘనంగా సన్మానించారు. శాలువాలతో సత్కరించి మొమెంటోలు అందజేశారు. మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శనలో భాగంగా 5వ రోజు జరుగుతున్న పోటీలకు వారు ప్రత్యేక అతిథులుగా విచ్చేశారు.

**9 మంది విజేతలకు బహుమతులు అందజేత..**

మొదటి బహుమతి విజేత గరికపాటి లక్ష్మయ్య చౌదరి (పెదగొట్టిపాడు, ప్రత్తిపాడు మండలం), రెండో బహుమతి అత్తోట శిరీష చౌదరి–శివకృష్ణ చౌదరి (వేటపాలెం, చుండూరు మండలం, బాపట్ల జిల్లా), సంపటి వీరబ్రహ్మం నాయుడు (ఉయ్యందన, క్రోసూరు మండలం, పల్నాడుజిల్లా) మూడో బహుమతి విజేత కొణిగల గాయత్రి (పొట్లపాడు, కురిచేడు మండలం, ప్రకాశం జిల్లా) వారితో పాటు. మరో 6 జతల ఎడ్ల యజమానులకు బహుమతుల్ని ప్రదానం చేశారు. బహుమతులు అందించిన అనంతరం ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ కృష్ణారావులు ఎడ్లను పట్టుకొని ఫోటోలు దిగారు. పోలీస్ వారి సహాయ సహకారాలు, నిబద్ధత..క్రమశిక్షణ



కలిగిన విధినిర్వహణ వల్లే గత 5 రోజులుగా భారీస్థాయిలోజరుగుతున్న ఎడ్ల బలప్రదర్శన పోటీలు విజయవంతం అయ్యాయని, వారికి ఈ సంద్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని నిర్వాహకులు తెలియచేశారు.

## పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడుగా నియమితులైన షేక్ కరీం అభినందించిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడుగా మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ఆశీస్సులతో నియమితులైన పట్టణానికి చెందని సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్తిపాటి అనుచరుడు షేక్ కరీం గురువారం నాడు తెలుగుదేశంపార్టీ ముస్లిం మైనార్టీల నాయకులు యువకులతో పట్టణంలో బాణా సంచ కాలుస్తూ భారీ ఎత్తున ర్యాలీగా ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో తనపై నమ్మకంతో మైనార్టీ సెల్ అధ్యక్షుడుగా పని చేసే అవకాశం కల్పించిన అభిమాన నాయకుడు ప్రత్తిపాటి పుల్లారావు ను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు షేక్ కరీం ను శాలావతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం చేకూరే విధంగా తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠను పెంచేందుకు కృషి చేయాలని కోరారు,

**ప్రత్తిపాటి ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తా... షేక్ కరీం..**

మైనార్టీ సెల్ అధ్యక్షుడుగా నియమితులైన షేక్ కరీం మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన తెలుగుదేశం పార్టీ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడుగా పని చేసే అవకాశం కల్పించిన మా అభిమాన నాయకులు ప్రత్తిపాటి పుల్లారావు కు ముందుగా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.తదుపరి వారు మాట్లాడుతూ కడపలో జనవరి 23, 24, 25 తేదీలలో జాతీయ స్థాయిలో తబ్లిక్ జమాయత్ ఇస్తేమా నిర్వహణ కొరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోనే కూటమి ప్రభుత్వం రూ.1.25 కోట్లు కేటాయించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రత్తిపాటి ఆదేశాలకు అనుగుణంగా**

రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు జరిగినా అందరినీ కలుపుకొని శక్తి వంచన లేకుండా నా వంతు కృషి చేసి పార్టీ ప్రతిష్టను ఇనుమడింప చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు. మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని. పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్. పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి.

**మండల పార్టీ అధ్యక్షులు**

జవ్వాజి మదన్ మోహన్. బండారు పల్లి సత్యనారాయణ. కామినేని సాయిబాబు. క్లస్టర్ ఇంచార్జీ ముల్లా కరీముల్లా. జవ్వాజి బుచ్చిబాబు. గట్టినేని సాయి, బేరింగ్ నాగూర వలి. హజరత్ వలి. బైక్ డైకర్ కరిముల్లా.మెకానిక్ నాగర్. మూట కరిముల్లా. 28 వ వార్డు అధ్యక్షుడు బుజ్జి. పోపురి లక్ష్మీ. జరీనా సుల్తానా మిరియాల రత్నా కుమారి. తుబాడు తాహిర్. రఫీ. యాసిన్. 7వ వార్డు అధ్యక్షుడు షేక్ బాజీ. మజహర్. వసీం. తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి పని ప్రతి ఒక్కరి హక్కు దాన్ని కాపాడుకుందాం. సిపిఎం వెంకటేశ్వర్ రెడ్డి

**పత్తికొండ జనవరి 22 అఖండ భూమి న్యూస్ :** ఉపాధి హామీ కొత్త చట్టం రా ష్ట్ర ప్రభుత్వానికి భారం కార్పొరేట్ శక్తు లకు లాభం అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి ,సిఐటియు మండల కార్యదర్శి ఎం.రవిచంద్ర లు అన్నారు గురువారం ఇంటింటికి ఉపాధి సిపిఎం పార్టీ సంకల్పం.కార్మిక సంఘం మండల కార్యదర్శి నరసన్న,ఇంటింటికి ఉపాధి పోస్టర్ పత్తికొండ పట్టణంలోని స్థానిక కుమ్మరి వీధిలో ఉన్న ఈశ్వర్ రె డ్డి భవనం నందు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నరసన్న, అధ్యక్షతన విడుదల చేశారు.ఈ కార్య క్రమానికి సిపిఎం పార్టీ మండల కార్యద ర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి,సిఐటియు మండల కార్యదర్శి ఎం.రవిచంద్ర, సీని యర్ నాయకులు రంగారెడ్డి హాజర య్యారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఉపాధి పని ప్రతి ఒక్కరి హక్కు దాన్ని కాపాడు కుందామని కొత్త చట్టం రాష్ట్ర ప్రభుత్వానికి భారం కార్పొరేట్ శక్తులకు లాభం అని ఇంటింటికి ఉపాధి సిపిఎం పార్టీ సంకల్పం అని వారన్నారు. 2005 కంటే ముందు గ్రామీణ ప్రాంతా ల్లో లక్షలాదిమంది వలసలు వెళ్తూ ఉన్న సందర్భంగా అనేక ఉద్యమాల కారణం గా వచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉ పాధి చట్టాన్ని జి.రాంజీ పేరును మార్చి పథకంగా మార్చి పూర్తిగా ఉపాధి పనిని తీసివేసే దుర్మార్గమైన ఆలోచన విధా నం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంటే పక్క నే ఉన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా



పూర్తిస్థాయిలో ఈ పథకంపై ఖం డిస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడు తుందని గగ్గోలు పెడుతున్న మన కూట మి ప్రభుత్వం ముఖ్యమంత్రి మాత్రం ఎ లాంటి స్పందన లేకుండా కేంద్ర ప్రభు త్వాన్ని ఎదిరించలేని స్థితిలో ఉన్నారని అందుకే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్క ఉపాధి హామీ కూలీలు మేటీలు తప్పనిసరిగా ఉద్యమ కార్యచరణలో భాగస్తులు కావాలని వారు పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్, అ ధ్యక్షులు రాజుల కారన్న, పి మాద రా ముడు,వ్యవసాయ కార్మిక సంఘం అ ధ్యక్షులు బుజ్జులు,శికామణి,రషీద్, ల క్ష్మన్న,తిరుపాల్,చిగిలి ఈరన్న,కృష్ణ తదితరులు పాల్గొన్నారు,

# పీక్ క్యాప్ లతో. అటవీ శాఖకు అరుదైన గౌరవం...!

అటవీ శాఖలో ప్రతి ఉద్యోగి యూనిఫామ్ దుస్తులను గౌరవించాలి

ఎఫ్ బి ఓ, ఏబిఓలకు, ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు

1989లో జారీ చేసిన జీవోతో అటవీ శాఖ ఉద్యోగులకు ఊరట

ఆత్మకూరు వన్యప్రాణి డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అప్పావో

ఆత్మకూరు జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన?ధ్వర్యంలో నూతన క్యాలెండర్లు డైరీలు ఆవిష్కరణ

జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్ కుమార్





**శ్రీశైలం జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తూ అడవి సంపద, పెద్ద పులుల సంరక్షణ, తోపాటు పర్యావరణం కాపాడుతూ విధి నిర్వహణలో ముందుకెళ్తున్న ఎఫ్బి ఓ, ఏపీఓలకు, ప్రజల్లో అరుదైన గౌరవం ఉండే విధంగా ఆత్మకూరు వన్యప్రాణి డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అప్పావో,తో గురువారం పట్టణంలోని వన్యప్రాణి డివిజన్ కార్యాలయంలో ఆత్మకూరు జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో 2026 సంవత్సరం నూతన క్యాలెండర్, డైరీలను, ఆవిష్కరించారు ముందుగా అటవీశాఖ బీట్ అధికారులకు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లకు, పిక్ క్యాప్, లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్ కుమార్ మాట్లాడుతూ..అటవీ శాఖలో 1989 సంవత్సరంలో జీవో..10551/అజ/98-1 అమలు చేయడం డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అప్పావో సార్ సాధ్యమైందని తెలియజేశారు అటవీ శాఖలో ప్రతి ఉద్యోగి యూనిఫామ్ దుస్తులను ధరించి ప్రజల్లో ఉంటే అరుదైన గౌరవం అటవీశాఖ ఉద్యోగులకు వస్తుందని వివరించారు అటవీశాఖ ఉద్యోగుల సమస్యలపై పరిష్కరిస్తూ విధి నిర్వహణలో అన్ని విధాలుగా అటవీశాఖ సిబ్బందికి తోడ్పాటు అందిస్తున్న ఆత్మకూరు వన్యప్రాణి డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అప్పావో ఆత్మకూర్ జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు వీరి వెంట.జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ కమిటీ సభ్యులు వైస్ ప్రెసిడెంట్, సయ్యద్ పీరా, సెక్రెటరీ ఎస్. జెడ్. తాహిర్ అహ్మద్, ఆర్గనైజర్ సెక్రెటరీ కావేరి, జాయింట్ సెక్రెటరీ తమ్మిశెట్టి కుమార్, ట్రెజరర్ ఆబిదా, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలలో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి



సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్...

**భూదాన్ పోచంపల్లి జనవరి 22. (అఖండభూమి న్యూస్):** భూధాన్ పోచంపల్లి మున్సిపల్ ఎన్నికల బరిలో సిపిఎం పార్టీ అభ్యర్థులు ఉంటారని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ చెప్పారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ జనరల్ బాడీ సమావేశానికి పట్టణ నాయకులు వడ్డేపల్లి యాదగిరి అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించి, పట్టణ అభివృద్ధి కోసం ప్రజల సహకరించాలని కోరారు. పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో సిపిఎం పార్టీకి బలం ఉన్న నాలుగు స్థానాలలో కౌన్సిలర్ గా పోటీ చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ పట్టణ కేంద్రంగా భూధాన్ పోచంపల్లి ఏర్పడిన నాటునుండి పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ నిరంతరం పోరాటాలు నిర్వహించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించి, స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం, ప్రజల సమస్యలపై అవగాహన లేని వారు డబ్బు, మద్యం పంపిణీలను లక్ష్యంగా చేసుకొని ఎన్నికలలో గెలవడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై అవగాహన లేని వారికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ పట్టణ కేంద్రంలో నిషేధిత జాబితా (పిఒబి) ద్వారా తొలగించిన ఇండ్లను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. పాలకుల నిర్లక్ష్యానికి ఈ సంఘటన నిదర్శనమని అన్నారు. గత 40 నుండి 50 సంవత్సరాల క్రితం నిర్మించుకున్న గృహాలను ఈ జాబితాలో చేర్చడం ఏమిటని ప్రశ్నించారు. ఇది పాలకుల అవివేక విధానాలకు నిదర్శనమని మండిపడ్డారు. వెంటనే తొలగించిన ఇళ్లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. బుధన్ పోచంపల్లి మున్సిపల్ పట్టణంగా ఏర్పడిన తర్వాత గత పాలకులు పట్టణంలోని అన్ని వార్డులలో రోడ్లు, త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక సమస్యలను పరిష్కరించకుండా పాలన కొనసాగించాలని ఆరోపించారు. పాలకుల విధానాల వలన పట్టణంలోనివసిస్తున్న అనేకమంది పేదలు నేటికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో అత్యధికంగా ఉన్న చేనేత కార్మికులు, వివిధ సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు సైతం నివాస ప్రాంతాలలో మౌలిక సమస్యలు ఎదుర్కొంటున్నారని వివరించారు. అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాబోయే మున్సిపల్ ఎన్నికలలో సిపిఎం పార్టీ దళితులను గెలిపించి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ, జిల్లా నాయకులు కోట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ నాయకులు గూడూరు రామ్ రెడ్డి, బుగ్గ లక్ష్మయ్య, బెతి కమలమ్మ, పోన్నమోని కృష్ణ, వెంకటరెడ్డి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు....

# బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సమావేశం







**బెల్లంపల్లి జనవరి 23(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ ఎన్నికల విజయసంకల్ప సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి,జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్,మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ రావుల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే అమరాజుల శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాబోయే మున్సిపల్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అన్ని వార్డులలో పోటీ చేస్తుందని, మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరబోతుందని , వారు తెలియజేశారు.ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని,కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారనిఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ఎండగాడుతూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు ఎన్నికలలో ముందుకు సాగాలని అదే విధంగా పోటీ చేసే ఆశావాహులకు చేయవలసిన కార్యక్రమాలు దిశా నిర్దేశం చేయడం అలాగే పట్టణంలోని వివిధ వార్డుల నుంచి నరేంద్ర మోడీ పరిపాలనకు ఆకర్షితులై వివిధ వార్డుల నుంచి 50 మంది మహిళలు,పురుషులు భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగింది.వారికి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వీరబల్లి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్ పట్టి వెంకటకృష్ణ జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ ఎన్నికల కన్వీనర్ బుల్లెట్ల కేశవరెడ్డి కో కన్వీనర్ పులగం తిరుపతి మాజీ కౌన్సిలర్ రాజులల్ యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు తాండూరు మండల అధ్యక్షులు భరత్ నేన్నెల మండల అధ్యక్షులు అంగళి శేఖర్ కాసిపేట మండల అధ్యక్షులు సూరం సంపత్ భీమిని మండల అధ్యక్షులు కొంక సత్యనారాయణ రూరల్ అధ్యక్షులు గజెల్లి రాజ్ కుమార్ సీనియర్ నాయకులు దూది ప్రకాష్ కోయల్కర్ గోవర్ధన్ జిల్లా కౌన్సిల్ మెంబర్ శనిగారపు శ్రావణ్ గోవర్ధన్ కోడి సురేష్ కళ్యేపల్లి నవీన్ ఎరుకల నర్సింగ్ గోమాస కమల పట్టణ నాయకులు కౌన్సిలర్ ఆశవాహకులు కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు...

# రెండు వార్డుల్లో ఎస్ ఆర్ రమేష్, సుజాత పోటీ



-రాజారాం నగర్ 26, 27వ వార్డులలో..

-రెండు వార్డులలో భార్యాభర్తలు పోటీకి సిద్ధం..

-ఓటర్ల అభ్యర్థన మేరకు పోటీ..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని రాజారాం నగర్ కాలనీలో గల 26, 27వ వార్డులలో నుంచి మాజీ కౌన్సిలర్ సుంకరి ఎస్ ఆర్ సుజాత, ఆమె భర్త సుంకరి ఎస్ ఆర్ రమేష్ ఓటర్ దేవుళ్ళ అభ్యర్థన మేరకు పోటీ చేస్తున్నట్లు తెలిసింది. గత మున్సిపల్ ఎన్నికలలో రాజారాంనగర్ 26వ వార్డు నుంచి బీఆర?స్ టికెట్టు దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి సుంకరి ఎస్ ఆర్ సుజాత విజయం సాధించారు. గత ఎన్నికలలో 26వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి రికార్డును సృష్టించారు. ఆ తర్వాత ఎస్ ఆర్ సుజాత బీఆర?స్ పార్టీలో చేరారు. రెండేళ్ల కిందట మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి సమక్షంలో సుజాత కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటినుంచి మాజీ కౌన్సిలర్ సుజాత కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతుంది. ప్రస్తుతం జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో భార్యాభర్తలిద్దరూ పక్కపక్కనున్న రెండు వార్డుల నుంచి పోటీ చేస్తున్నట్లు తెలిసింది. రెండు వార్డులలో పోటీ చేయడం కోసం ఇప్పటికే రాజారాంనగర్ కాలనీలోని సన్నిహితులు, బంధువులు, సహచరులు, ఓటర్లతో చర్చిస్తున్నట్లు తెలిసింది. అందరి అభిప్రాయం మేరకు రాజారాం నగర్ లోని 26వ వార్డులో సుంకరి ఎస్సార్ రమేష్, 27వ వార్డు నుంచి సుజాత పోటీ చేయడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. స్థానిక ఓటర్లు తిరిగి పోటీ చేయాలని ఒత్తిడి చేస్తున్నందున ఎస?ర్ రమేష్ 26వ వార్డు నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. పక్కనే ఉన్న 27వ వార్డు బీసీ మహిళ కేటగిరిలో రిజర్వేషన్ అయినందున మాజీ కౌన్సిలర్ ఎస్సార్ సుజాత పోటీ చేయనున్నారు. రెండు వార్డుల నుంచి పోటీ చేసి విజయం సాధించాలనే లక్ష్యంతో సుంకరి ఎస్ ఆర్ రమేష్, సుజాతలు వార్డులలో తమ వారిని కలిసి మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు.

**ఎస్ ఆర్ కు ఆదరణ తగ్గలేదు**

రెండు సంవత్సరాలు బయట దేశంలో ఉండి తిరిగి వచ్చిన ఎస్ ఆర్ రమేష్ కు వార్డుల్లో ఆదరణ తగ్గలేదు. స్వయంగా 26వ వార్డు ఓటర్లు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని ఒత్తిడి చేయడంలోనే ఆదరణ తగ్గలేదని తెలుస్తోంది. సుజాత కౌన్సిలర్ గా ఉన్న సమయంలో గత ప్రభుత్వం నుండి నిధులు రాక అభివృద్ధి చేయలేక పోతున్నానని మనస్థాపానికి గురయ్యారు. ఇప్పుడు భార్యాభర్తలను గెలిపిస్తే వార్డులను అభివృద్ధి చేస్తానని దృఢ సంకల్పంతో ఉన్నారు. ఓటర్లపై మరింత నమ్మకాన్ని పెంచుకున్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామి హుండీ ఆదాయం 14.40.520





**మహబూబ్ నగర్ జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ జిల్లాలో రెండవ తిరుపతిగా విరాజిల్లుతున్న శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు గురువారం భక్తుల సమక్షంలో ఘనంగా జరిగింది. చిన్న చింతకుంట మండల పరిధిలోని అమ్మాపురం గ్రామ సమీపంలో వెలసిన ఈ ఆలయంలో నిర్వహించిన హుండీ లెక్కింపులో మొత్తం ?14,40,520 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.దేవస్థానం కార్యనిర్వాహక అధికారి మదినేశ్వర్ రెడ్డి, దేవదాయ శాఖ పరిశీలకులు శ్రీనివాస్, పాలకమండలి చైర్మన్ జి. గోవర్ధన్ రెడ్డి సమక్షంలో హుండీని లెక్కించారు. భక్తుల విశేష నమ్మకం, భక్తిశ్రద్ధలకు నిదర్శనంగా ఈ ఆదాయం నిలిచిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమలాకర్, భాస్కరాచారి, గోపాల్, భారతమ్మ, నాగరాజు, చక్రవర్ధన్ రెడ్డి, ఆలయ అర్చకులు వెంకటయ్య, సత్యనారాయణ, అనంత విజయ్, లక్ష్మీనరసింహ చార్యులు, కురుమూర్తి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్ రెడ్డి, ఆలయ సిబ్బంది, సేవాసమితి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దోమకొండలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి కోసం స్థల సర్వే

దోమకొండ 50 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం నిర్మాణం అనుమతులు అందించాలి..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా డీసీహెచ్?ఎస్ విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో దోమకొండ మండల కేంద్రంలో నిర్మించనున్న50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి కోసం గురువారం స్థల సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి వెంకటేశ్వర్లు, మండల సర్వేయర్, మండలజ రెవెన్యూ అధికారులు సహా ఇతర మండల అధికారులు పాల్గొన్నారు. ఆసుపత్రి డిఈ అరవింద్ హాజరై నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలను పరిశీలించారు. భవిష్యత్?లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ సర్వే చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తిర్మల్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్?తో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటి నీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన ఆర్టీసీ డిపో మేనేజర్ వేణు



**చిలకలూరిపేట జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ గా యద్దనపూడి వేణు నూతనంగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ను వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు, ఈ సందర్భంగా డిపో మేనేజర్ యద్దనపూడి వేణుని శాసనసభ్యులు పుల్లారావు అభినందించారు, ఈ కార్యక్రమంలో కంచర్ల శ్రీనివాసరావు, అద్దంకి వరప్రసాద్, పావులూరి వెంకటేశ్వర్లు, మువ్వా సుబ్బారావు, థామస్, నక్కా శ్రీను, రమేష్, శ్రీను నాయక్, సాంబిరెడ్డి మరియు పలువురు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు...

## లింగాల గట్టు లో ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవు సీఐ సుబ్బారావు హెచ్చరిక



**శ్రీశైలం జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** ఆత్మకూర్ డి.ఎస్.పి ఉత్తర్వుల మేరకు లింగాలగట్టు గ్రామం లోని ప్రజలతో"మమేకమై ప్రజలకు ట్రాఫిక్ సమస్య గురించి అవహన కల్పిస్తున్న సున్నిపెంట సీఐ సుబ్బారావ ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా లింగాలగట్టు ప్రజలు వచ్చిపోయే వాహనాలకు మరియు కాలినడకన వచ్చే భక్తులకు, యాత్రికులకు ఎటువంటి ఇబ్బంది కల్గించకుండా మీరు వ్యాపారాలు నిర్వహించు కోవాలి అని, లింగాల గట్టులో మీ ఇళ్ల ముందర ఎటువంటి వాహనాలు ఆపిన వారికి ఇక్కడి ట్రాఫిక్ సమస్య పట్ల మా దృష్టికి వచ్చిన వారి వాహనాలు రోడ్డు కు ఎటువంటి అడ్డంకి లేకుండా ఎవరి ఇంటి ముందర వారే చూసుకోవాలి అని వారికి అవగాహన కలిపించడమైన ది ఈ అవగాహన కార్యక్రమం లో లింగాలగట్టు ప్రజలు స్వచందంగా వారి అంతట వారే మేము మా ఇళ్ల ముందర వున్నా రేకులు మరియు డ్రమ్ములు వ్యాపారం నిర్వహించే బల్ల లు ఇతరేతర సామాగ్రి ఇక మీదట బయట ఉంచము అని వాటిని తీసివేస్తాము అని స్వచందంగా వారు చెప్పటమైనది. అలాకాకుండా ఎవరైనా ట్రాఫిక్ కు అంతరాయము కలిగించినచో చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం అని తెలియచేయటం అయినది సీఐ సుబ్బారావు తెలిపారు,,,

## భక్త మార్కండేయని పల్లకి సేవ నిర్వహించిన పద్మశాలి సామాజిక వర్గం సభ్యులు





**రాజపేట జనవరి 22. (అఖండభూమి న్యూస్):** పద్మశాలి సామాజిక వర్గం ఆరాధ్య దైవమైన శ్రీ భక్త మార్కండేయని జయంతిని పురస్కరించుకొని బుధవారం రాత్రి యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ, పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భక్త మార్కండేయన్ని కొలుస్తూ, భజనలు, భక్తి గీతాలు ఆలపిస్తూ, గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పల్లకి సేవను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో పల్లకి సేవ కార్యక్రమానికి స్వాగతం పలికారు. ముందుగా శ్రీ భక్త మార్కండేయ స్వామి వారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, జెండా ఆవిష్కరణ, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి పాటలు పాడుతూ, భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిన్నం వెంకటరమణ, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆడెపు శ్రీశైలం, రాజపేట మండల గౌరవ అధ్యక్షులు ఆడెపు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు బిర్రు బాలకిషన్, ఆడెపు రాజు, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల సాయి కృష్ణ, సహాయ కార్యదర్శి గర్దాస్ శ్రీశైలం, కోశాధికారి చుంచు నారాయణ, కమిటీ సభ్యులు పొట్టబత్తిని వెంకటేశం, నాయకులు ఆడెపు పాండరి, పోట్టబత్తిని నరేందర్, ఆడెపు గణేష్, శేఖర్, సకినాల లక్ష్మణ్, ఉపేందర్, శ్రీనివాసులు, చిరంజీవి, ఆడెపు రమేష్, వెంకన్న, ఉపేందర్, చిన్నం సంతోష్ కుమార్, బిర్రు శ్రీనివాసులు, సురేష్ బాబు, సామల సురేష్, పోట్టబత్తిని చంద్రమౌళి, గొట్టిపాముల వంశీకృష్ణ, మహిళలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించడం అందరి బాధ్యత

– కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,డి.ఎస్.పి. రెహమాన్





**కొత్తగూడెం, జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైతు బజార్ వద్ద రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అరైవ్--అలైవ్ (సురక్షితంగా చేరుదాం) అవగాహన కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ట్రాఫిక్ నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల అనేక మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. హెల్మెట్ ధరించి వాహనం నడపడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు. ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీస్ శాఖ అహర్నిశలు శ్రమిస్తూ ట్రాఫిక్ నియమాల అమలుకు కృషి చేస్తోందని తెలిపారు.కేవలం రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే అరైవ్--అలైవ్ వంటి కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని అన్నారు. ప్రజల భద్రత, సంక్షేమం కోసం నిరంతరం సేవలందిస్తున్న పోలీస్ శాఖకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ సీఐ ప్రతాప్, త్రీ టౌన్ సీఐ శివప్రసాద్, లక్ష్మిదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి, ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్,ఎస్సై విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల ద్వారా తమ నైపుణ్యాన్ని చాటి చెప్పాలి





**ఆలేరు జనవరి 22. (అఖండభూమి న్యూస్):** క్రీడల ద్వారా తమలో దాగివున్న సృజనాత్మక కలను బయట ప్రపంచానికి చాటి చెప్పి, విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ అన్నారు. గురువారం అడుగు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శారాజిపేట గ్రామంలో నిర్వహించిన సీఎం కప్ శ్రీరాములు భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై గ్రామ సర్పంచ్ కంతి మధుతో కలిసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలను క్రీడాకారులు వినియోగించుకోవాలని సూచించారు. తమలోని క్రీడా నైపుణ్యాన్ని చాటిచెప్పి, క్రీడలతోపాటు విద్యలో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా వారు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆరు గ్రామపంచాయతీల నుండి దాదాపు 90 మంది క్రీడాకారులు ఈ క్రీడలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి రాజు అధ్యక్షత వహించగా మండల విద్యాశాఖ అధికారి ఎర్ర లక్ష్మి, ఉప సర్పంచ్ దూడల శ్రీధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు గడసంతుల మధుసూదన్, మదాని జోసెఫ్, కవిత, రీటా, వసంత కుమారి, పాఠశాల ఉపాధ్యాయులు కే సంజీవరెడ్డి, రామేశ్వరరావు, కృపాకర్, దయాకర్, శ్రీనివాస్, కాంతారావు, సంగీత, నసిరుద్దీన్, రామచందర్, దివాకర్, శైలేంద్ర, క్రీడాకారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు....

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

అఖండ భూమి
శుక్రవారం 23-01-2026

## డ్రంక్ అండ్ డ్రైవ్ పై ఉక్కుపాదం : ఆటో డ్రైవర్ కు 3 రోజుల జైలు, రూ.3 వేల జరిమానా



**మహబూబ్ నగర్, జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎంతటి పరిణామాలు ఎదురవుతాయో మరోసారి స్పష్టమైంది. మహబూబ్?నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఓ ప్యాసింజర్ ఆటో డ్రైవర్ పోలీసుల చేతికి చిక్కాడు. వన్ టౌన్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది నిర్వహించిన తనిఖీల్లో మద్యం మోతాదుకు మించి సేవించి, ఆటోను నిర్లక్ష్యంగా నడుపుతూ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. బ్రెత్ అనలైజర్ పరీక్షలో మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో అతనిపై చట్టపరంగా కేసు నమోదు చేశారు.అనంతరం నిందితుడిని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ ఆర్. శశిధర్ ముందు హాజరుపరచగా, న్యాయస్థానం అతనికి మూడు రోజుల జైలు శిక్షతో పాటు రూ.3,000 నగదు జరిమానా విధించింది.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టవిరుద్ధమే కాకుండా, ఇతరుల ప్రాణాలతో పాటు తమ కుటుంబాల భవిష్యత్తును కూడా ప్రమాదంలో పడేస్తుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్?పై ఇకపై కూడా ఎలాంటి సడలింపు లేకుండా కఠిన చర్యలు కొనసాగుతాయని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ స్పష్టం చేశారు.

## కానాల చెరువును సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల, జనవరి 22 (అఖండ భూమి న్యూస్)** : నంద్యాల మండలంలోని కానాల చెరువును జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువుకు సంబంధించి ఉన్న నాలుగవ స్లూయిస్ ప్రాంతాన్ని సందర్శించి, కేసి కెనాల్ కార్యనిర్వాహక ఇంజనీర్ నుండి సంబంధిత సాంకేతిక, పరిపాలనా వివరాలను అడిగి తెలుసుకున్నారు. కానాల చెరువు కింద మొత్తం మూడు స్లూయిసులు ఉండగా, ఈ చెరువు ద్వారా సుమారు 800 ఎకరాల ఆయకట్టు సాగునీటి లబ్ధి పొందుతోందని ఈఈ ప్రతాప్ కలెక్టర్ కు వివరించారు. గతంలో అనధికారికంగా నిర్మించబడిన నాలుగవ స్లూయిస్?ను 2019 సంవత్సరంలో గౌరవ న్యాయస్థానం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మూసివేయడం జరిగిందని తెలిపారు. మూసివేసిన నాలుగవ స్లూయిస్ పునరుద్ధరణకు సంబంధించి రైతుల నుండి వినతులు అందిన నేపథ్యంలో, ఈ అంశం పూర్తిగా న్యాయస్థాన పరిధిలో ఉన్నదని పేర్కొంటూ, జిల్లా కలెక్టర్ పరిశీలన నిర్వహించి, ప్రస్తుత పరిస్థితులు, సాధ్యాసాధ్యాలపై సంబంధిత శాఖాధికారుల నుండి నివేదికలు కోరారు. న్యాయస్థానం ఉత్తర్వులకు లోబడి, చట్టపరమైన నిబంధనలను అనుసరించి తదుపరి చర్యలు తీసుకునే అంశాన్ని పరిశీలిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

## శ్రీ శ్రీ మామయ్య తాత తిరణాలకు గొప్ప ఉచిత నాటక ప్రదర్శన..





**వెల్దుర్తి జనవరి 22 (అఖండ భూమి న్యూస్)** : మండల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లి గ్రామంలో గొప్ప సప్తమాంకములు ఉచిత నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులు గ్రామ పెద్దలు బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు తెలిపారు. గురువారం తన స్వగృహం నందు సప్తమాంకముల పాంప్లేట్ను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సప్త నాటకం నందు గుర్తింపు పొందిన కళాకారులచే నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఈ ఏడాది పామయ్య తాత తిరుణాల కు వచ్చే భక్తులకు నాటక ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## జిల్లాలో గుర్తించిన 1,61,914 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి








**కర్నూలు జనవరి 22 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో గుర్తించిన 1,61,914 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. గురువారం అక్షరాంధ్ర కార్యక్రమం నిర్వహణ, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే అంశాల పై కలెక్టర్ సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 1,61,914 నిరక్షరాస్యులను అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా డిఆర్డిఏ, డ్వామా, మెప్మా ద్వారా విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేసి, వారికి చదువు నేర్పించేలా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.. అందులో భాగంగా ఒక వాలంటీర్ 10 మందికి చదువు చెప్పాలని, మొత్తం 16,191 మంది వాలంటీర్లను ఈ కార్యక్రమం కోసం కేటాయించడం జరిగిందన్నారు.. ప్రస్తుతం ఇప్పటివరకు సుమారు 45,000 మంది అభ్యాసకుల డేటా మ్యాపింగ్ పూర్తయిందని, పెండింగ్ లో ఉన్న 1,16,914 మందిని కూడా త్వరితగతిన మ్యాపింగ్ చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. కర్నూలు మున్సిపాలిటీ, ఆలూరు, గూడూరు, ఎమ్మిగనూరు మండలాలు సదరు మ్యాపింగ్ కార్యక్రమంలో వెనుకబడి ఉన్నాయని పురోగతి తీసుకొని వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కి సంబంధించి జిల్లాలో 7,37,221 ఇళ్లలో సర్వే పూర్తి చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 1,15,768 ఇళ్లలో మాత్రమే సర్వే పూర్తయిందన్నారు.. మంత్రాలయం, పత్తికొండ, గూడూరు, హాలహర్వి, పెద్దకడబూరు, మద్దికెర, మరియు ఆలూరు మండలాల్లో పురోగతి తక్కువగా ఉందని పురోగతి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి , డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ చంద్రశేఖర్ రెడ్డి , డిఆర్డిఏ పిడి రమణారెడ్డి , డ్వామా పీడీ వెంకట రమణయ్య , మెప్మా పీడీ శ్రీనివాసులు , డీఈవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ క్లినిక్ అర్జీలు పెండింగ్ లేకుండా పరిష్కరించాలి




పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో సమస్యలు రాకూడదు

పిజిఆర?స్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి

జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్



**నంద్యాల జనవరి 22 (అఖండ భూమి న్యూస్) :** రెవెన్యూ క్లినిక్ అర్జీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ పేర్కొన్నారు. గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ కలెక్టరేట్లోని విసి హాల్ నుంచి రెవెన్యూ క్లినిక్, పట్టాదారు పాస్ పుస్తకాలు, రీ సర్వే స్టేటస్, పిజిఆర?స్ రీ ఓపెన్ అర్జీలు, జాయింట్ ఎల్పిఎమ్స్ తదితర అంశాలపై నంద్యాల డివిజన్ ఆర్డిఓ, తాసిల్దారులు, వీఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ద్వారా భూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ అధికారులు సిబ్బంది భూ బాధితులను పదేపదే కార్యాలయాలు చుట్టూ తిప్పుకోకుండా ఎప్పటికప్పుడు భూ సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో రైతుల నుంచి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఆర్డీవో, తాసిల్దార్ తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు కుల ధ్రువీకరణ పత్రాలు, వివిధ సమస్యలపై తాసిల్దార్ కార్యాలయానికి అందజేసిన అర్జీలు పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలు బియాండ్ ఎస?ల? లోకి వెళ్లకుండా పరిష్కరించాలన్నారు. రీ ఓపెన్ అయిన అర్జీలపై దృష్టి సారించి బాధితులకు నాణ్యమైన పరిష్కార నివేదిక అందజేసి అర్జీలను క్లోజ్ చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలు రెవిన్యూ అంశాలపై జాయింట్ కలెక్టర్, రెవెన్యూ అధికారులకు కూలంకుషంగా వివరించి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర? రామునాయక్, ల్యాండ్ అండ్ సర్వే ఏడి, వీఆర్వోలు సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలలో పారిశుద్ధ్యం మెరుగుపరచాలి




అన్న క్యాంటీన్లను పటిష్టంగా నిర్వహించాలి

జిల్లాలో గంజాయి మాదకద్రవ్యాలను పూర్తిగా నివారించాలి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల, జనవరి 22 (అఖండ భూమి న్యూస్) :**జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో పారిశుద్ధం మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయ్ ఆనంద్ ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో పారిశుద్ధ్య, అన్న క్యాంటీన్ల నిర్వహణ, సంక్షేమ వసతి గృహాలు నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ తదితర అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్లు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి పారిశుద్ధ్య నిర్వహణలో నంద్యాల జిల్లాను మొదటి స్థానంలో నిలపాలన్నారు. మరియు అన్నయ్య క్యాంటీన్లను పటిష్టంగా నిర్వహించి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం రుచికరమైన నాణ్యమైన భోజనం ప్రజలకు ఇచ్చేటట్లు చూడాలన్నారు. అన్నా క్యాంటీన్లలో ఎప్పటికప్పుడు పరిశుభ్రతను పాటిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా గంజాయి మాదగదరవ్యాలను పూర్తిగా నివారించాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి దిగుమతి అయ్యే గంజాయి, గుట్కా తదితర మత్తు పదార్థాలను నియంత్రించేందుకు పోలీసులతో పాటు సంబంధిత శాఖల అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎక్కడైతే మత్తు పదార్థాలు లభ్యమవుతున్నాయో ఆయా ప్రదేశాలను గుర్తించి పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గుర్తించిన 1,61,914 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు జనవరి 22 (అఖండ భూమి న్యూస్) :** జిల్లాలో గుర్తించిన 1,61,914 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. గురువారం అక్షరాంధ్ర కార్యక్రమం నిర్వహణ, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే అంశాల పై కలెక్టర్ సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 1,61,914 నిరక్షరాస్యులను అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా డిఆర్డిఏ, డ్వామా, మెప్మా ద్వారా విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేసి, వారికి చదువు నేర్పించేలా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.. అందులో భాగంగా ఒక వాలంటీర్ 10 మందికి చదువు చెప్పాలని, మొత్తం 16,191 మంది వాలంటీర్లను ఈ కార్యక్రమం కోసం కేటాయించడం జరిగిందన్నారు.. ప్రస్తుతం ఇప్పటివరకు సుమారు 45,000 మంది అభ్యాసకుల డేటా మ్యాపింగ్ పూర్తయిందని, పెండింగ్ లో ఉన్న 1,16,914 మందిని కూడా త్వరితగతిన మ్యాపింగ్ చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. కర్నూలు మున్సిపాలిటీ, ఆలూరు, గూడూరు, ఎమ్మిగనూరు మండలాలు సదరు మ్యాపింగ్ కార్యక్రమంలో వెనుకబడి ఉన్నాయని పురోగతి తీసుకొని వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కి సంబంధించి జిల్లాలో 7,37,221 ఇళ్లలో సర్వే పూర్తి చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 1,15,768 ఇళ్లలో మాత్రమే సర్వే పూర్తయిందన్నారు.. మంత్రాలయం, పత్తికొండ, గూడూరు, హాలహర్వి, పెద్దకడబూరు, మద్దికెర, మరియు ఆలూరు మండలాల్లో పురోగతి తక్కువగా ఉందని పురోగతి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి , డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ చంద్రశేఖర్ రెడ్డి , డిఆర్డిఏ పిడి రమణారెడ్డి , డ్వామా పీడీ వెంకట రమణయ్య , మెప్మా పీడీ శ్రీనివాసులు , డీఈవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని అర్హులైన కార్మికులు, ప్రైవేట్ ఉద్యోగులకు ఈఎస , ఈపిఎఫ్ ప్రయోజనాలు అందించాలి

ప్రైవేట్ యాజమాన్యాలు, సంస్థలు బాధ్యతాయుతంగా తమ కార్మికులను, ప్రైవేట్ ఉద్యోగులను తప్పనిసరిగా ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన పథకంలో నమోదు చేయించాలి

ఈఎస?, ఈపిఎఫ్, ఈపిఎఫ్ కింద ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్?గార్ యోజన కింద ప్రైవేట్ ఉద్యోగులను, కార్మికుల నమోదు కార్యక్రమంలో మరింత పురోగతి తీసుకొని రావాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, జనవరి 22 (అఖండ భూమి న్యూస్) :** జిల్లాలోని అర్హులైన కార్మికులు, ప్రైవేట్ ఉద్యోగులకు వారి యాజమాన్యాలు ఈఎస?, ఈపిఎఫ్ ప్రయోజనాలు అందించాలి, ఈపిఎఫ్ లో భాగంగా ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన పథకం కింద కార్మికులు, ప్రైవేట్ ఉద్యోగులను చేర్చుకొని వారికి ప్రయోజనాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ సంస్థల్లో పనిచేసే కార్మికులు, ప్రైవేట్ ఉద్యోగులను ఈఎస?, ఈపిఎఫ్ , ఈపిఎఫ్ కింద ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన పథకాల కింద నమోదుకు సంబంధించి కలెక్టరేట్ లో జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ యాజమాన్యాలు, సంస్థలు బాధ్యతాయుతంగా తమ పరిధిలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులను తప్పనిసరిగా సంబంధిత పథకాల కింద నమోదు చేయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. ఈఎస?, ఈపిఎఫ్, ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన పథకాల కింద కార్మికుల నమోదు కార్యక్రమంలో మరింత పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. ప్రైవేట్ ఉద్యోగులకు, కార్మికులకు సామాజిక భద్రత, వైద్య సౌకర్యాలు, ఉపాధి భరోసా కల్పించడమే ఈ పథకాల ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. ఈఎస?, ఈపిఎఫ్, ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్?గార్ యోజన పథకాల ద్వారా కార్మికులు పొందే ప్రయోజనాలపై సంస్థల ప్రతినిధులకు విస్తృత అవగాహన కల్పించాలని నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జిల్లాలో ఏ ఒక్క అర్హుడైన కార్మికుడు కూడా ఈ పథకాల పరిధి నుంచి మిగలకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డిప్యూటీ కార్మిక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, ఉపాధి కల్పన అధికారి దీప్తి, డిఈఓ సుధాకర్, ఈపిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ మధుసూదన్ రావు, ఈఎస? అధికారి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.